ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 22 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 124 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు.





# మహాంకాళి బోనాల సందడి

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, జూలై 21 (అక్షరం న్యూస్)**

సికింద్రాబాద్‌లో ఉజ్జయిని మహంకాళి బోనాల పండగ ఘనంగా జరుగుతోంది. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. మహంకాళికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పండితులు ముఖ్యమంత్రికి వేదమంత్రోచ్ఛరణల నడుమ ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మహాకాళి అమ్మవారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు జరుపుకునే పవిత్రమైన రోజున అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో వందల ఏళ్లుగా బోనాల ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఎవరు ఏ రంగంలో ఉన్నా.. ఎంత స్థాయిలో ఉన్నా దేవతలను పూజించే విధానాలు ఒకేలా ఉంటాయన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను

మిగతా 2లో..

## భవిష్యవాణి.. పచ్చికుండ

# చరిత్ర ఇదే..



ఆషాఢమాసం బోనాల నేపథ్యంలో తెలంగాణ అంతట పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ఆషాడంలో అమ్మవారు పుట్టింటికి వస్తుందని చెబుతుంటారు. అందుకే బోనాలను ఘనంగా జరుపుకుంటారు. బోనం అంటే భోజనం అని అర్థం. కుండలో అమ్మవారికి భోజనం(నైవేద్యం) తీసుకెళ్లి అమ్మవారికి అర్పించి మరల ఇంటికి ప్రసాదంగా తెచ్చుకుంటారు. ఇలా అనాదీగా వస్తున్న ఆచారంను పాటిస్తున్నారు. తమ ఇంట్లోని సంప్రదాయాలను అనుసరించి బోనాలు జరుపుకుంటారు. హైదరాబాద్ లో బోనాలను ఎంతో వేడుకగా జరుపుకుంటారు.

మిగతా 2లో..

## ఎట్టి పరిస్థితుల్లో 2 లక్షల

# రుణమాఫీ..!

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 21 (అక్షరం న్యూస్)**

ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. రూ.లక్ష లోపు రుణం తీసుకున్న అందరికి మాఫీ అయ్యిందని వివరించారు. రెండో దఫాలో రూ.2 లక్షల వరకు లోన్ తీసుకున్న వారికి మాఫీ అవుతుందని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తోందని వెల్లడించారు. రైతుల మేలు కోరి రుణమాఫీ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అదేవిధంగా ఎస్ఎల్బీసీ పనుల కోసం నిధులు మంజూరు చేశామని గుర్తుచేశారు. దీంతో నల్గొండ జిల్లావ్యాప్తంగా

మిగతా 2లో..



# నెహ్రూ తర్వాత మోడీనే

## కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 21 (అక్షరం న్యూస్)**

2024పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యతిరేక శక్తులన్ని బీజేపీకి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారాలు, కుట్రలు చేశాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని, రిజర్వేషన్లు తొలగిస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జిల్లా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రధాని మోడీ చరిత్ర సృష్టించారని కేంద్ర మంత్రి చెప్పారు.చరిత్రలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ని కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు అవమానించిందని, ఆయణ్ని ఎన్నికల్లో ఓడించాలని కుట్రలు చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. అధికారం, ఎన్నికలతో సంబంధం లేకుండా సంస్థాగతంగా ముందుకెళ్లే పార్టీ బీజేపీ మాత్రమే అని అన్నారు. దేశంలో సిద్ధాంతపరంగా, కార్యకర్తల ఆధారంగా, ప్రజాస్వామ్యయుతంగా నడుచుకునే పార్టీ బీజేపీనే అని కార్యకర్తలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

మిగతా 2లో..



## నా అప్లికేషన్లు

# చెత్తబుత్తలో వేశారా..

## మాజీ డీఎస్పీ నళిని ఆవేదన



## భద్రాచలం వద్ద భారీగా

# పెరిగిన వరద..

## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



2లో..

## అప్రమత్తంగా లేకుంటే నియోజకవర్గాన్ని

# దోచేస్తారు..

**హైదరాబాద్ జూలై 21 (అక్షరం న్యూస్)**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆం గత పది సంవత్సరాల పాలనలో ప్రజల్నే కాదు దేవుళ్లను సైతం మోసం చేశారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కొమురవెల్లి మల్లన్న ఆలయ నిధులతోపాటు తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి నీళ్లు సైతం దోచుకొని పోయారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగామ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా లేకుంటే ముత్తిరెడ్డి లాగానే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సైతం నియోజకవర్గాన్ని దోచుకుంటారని అన్నారు.



# మహంకాళి బోనాల సందడి

కాపాడుకుందామని మంత్రి తెలిపారు. భక్తుల సౌకర్యాల్లో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని అధికారులను సీతక్క ఆదేశించారు. తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్.. కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. పట్టువస్త్రాలతోపాటు అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. బోనాల జాతర సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తుండటంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొన్నది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

**అమ్మవారి దర్శనంలో హర్యానా గవర్నర్**

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికారు.

**అమ్మవారి దర్శనంలో సీఎస్**

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమె బోనం ఎత్తుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.

**భారీ బందోబస్తు..**

సికింద్రాబాద్ ఉజ్జయిని ఉజ్జయిని మహంకాళి బోనాలకు భారీ భద్రత ఏర్పాటుచేశామని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎప్పటిలాగానే బోనాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బోనాలకు అన్ని శాఖలను సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేశామన్నారు. పోలీస్ శాఖ నుండి 1500 మంది బందోబస్తులో విధుల్లో ఉన్నట్లు తెలిపారు. మహిళల భద్రత దృష్ట్యా షి టీమ్స్‌ను ఏర్పాటుచేశామన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో బోనాలు కొనసాగుతున్నాయన్నారు. మహంకాళి పోలీస్ స్టేషన్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నామని సీపీ తెలిపారు.

## భవిష్యవాణి.. పచ్చికుండ చరిత్ర ఇదే..

ముఖ్యంగా.. గోల్కోండ, బల్కంపేట ఎల్లమ్మ, సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళీ, పాతబస్తీ సింహవాహిని, చార్మినార్ దగ్గర మొదలైన చోట్ల బోనాలను భక్తుల ఘనంగా జరుపుకుంటారు. అమ్మవారికి బోనం, తొట్లేలు, ఫలహారం బండ్లను సమర్పిస్తుంటారు. దీని వల్ల అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తుంటారు. ఇదిలా ఉండగా..సికింద్రాబాద్ లో ఉజ్జయినీ అమ్మవారిఆలయంలో రెండు రోజుల పాటు బోనాల పండుగను నిర్వహిస్తారు.

మొదటి రోజు భక్తులు నగరంనుంచి పెద్ద ఎత్తున వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తుంటారు.దీనికోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంది. అన్నిశాఖలు సమన్వయంచేసుకుని భక్తులకు ఇబ్బంది కల్గించకుండా చూడాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ అమ్మవారికి పట్టు వస్త్రాలు, పొన్నం ప్రభాకర్ తొలిబోనం సమర్పించారు. ఆదివారం ( జులై 21) ఉదయం వేకువ జామున నుంచి భక్తులు భారీగా అమ్మవారికి బోనాలు సమర్పించడానికి భారులు తీరారు. ఇదిలా ఉండగ.. ఉజ్జయినీ మహంకాళి ఆలయం దగ్గర రెండో రోజున ఫలహారం బండ్ల ఊరేగింపు, అమ్మవారిని అంబారీపైన ఊరేగించడం, రంగం కార్యక్రమాలు జరుగుతాయి. ముఖ్యంగా రంగం భవిష్యవాణిని భక్తులు ఎంతో విశ్వసిస్తుంటారు. ఉజ్జయినీ అమ్మవారు రంగం చెప్పే మహిళలో పూనుతారని చెబుతుంటారు.

పచ్చి కుండ చరిత్ర..

సాధారణంగా కుండ ఎంతో డెలికెట్ గా ఉంటుంది. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న వెంటనే పగిలిపోతుంది. అలాంటిటి ఉజ్జయినీ ఆలయంలో రెండో రోజు సాయంత్రం పూట రంగం కార్యక్రమం నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో స్వర్ణలత అనే జోగినీ ప్రతిఏడాది కూడా రంగం చెబుతుంది. ఆమె ఒళ్లంతా పసుపు పూసుకుని, చేతిలో వేప ఆకులు, పెద్ద బొట్టు పెట్టుకుని చూస్తేనే కాస్తంతా భయంకల్గించే విధంగా ఉంటుంది. ఇదిలా ఉండగా.. స్వర్ణలత.. పచ్చికుండపై నిలబడీమరీ భవిష్యత్తు చెబుతుంది. ఆమె పచ్చికుండపై నిలబడిన కూడా ఆకుండ పగిలిపోదు. అమ్మవారు ఆమెలో ప్రవేశించడనడానికి అదే నిదర్శనమి భక్తులు చెబుతుంటారు.సోమవారం ( జులై 22) రంగం భవిష్యవాణి కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం అమ్మవారి ఊరేగింపుతో జాతర ముగియనుంది.

## భద్రాచలం వద్ద భారీగా పెరిగిన వరద..

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరికి వరద పోటెత్తుతున్నది. గంట గంటకు వరధ ఉధృతి పెరుగుతున్నది. సాయంత్రం నీటిమట్టం 43 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈ క్రమలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మత్స్యకారులు గోదావరి వద్దకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నది.

48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగులకు నీటి మట్టం చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ప్రస్తుతం వర్షాలు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌తో పాటు గోదావరి పరీవాహక ప్రాంతంలో వర్షాలు దంచికొడుతున్నాయి. దాంతో వరద పెరిగే అవకాశం కనిపిస్తున్నది. అయితే, 1986 సంవత్సరంలో చరిత్రలోనే గరిష్ఠంగా గోదావరికి 75.60 అడుగులకు నీటిమట్టం చేరుకున్నది. ఆ నాటి నుంచి నేటి వరకు ఇదే రికార్డు. 2022లో కురిసిన భారీ వర్షాలకు 71.30 అడుగులకు నీటిమట్టం పెరిగింది. 1990లో 70.3 అడుగులకు, 2006లో 66.9 అడుగులకు, 1976లో 63.9 అడుగులకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం చేరింది.

## నా అప్లికేషన్లు చెత్తబుత్తలో వేశారా..

**హైదరాబాద్, జూలై 21 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సడెన్‌గా ఒక మాజీ పోలీస్ అధికారి పేరు తెరపైకి వచ్చింది. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఆ ఉద్యోగిని బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోవడంతో పాటు.. ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. ఆమె ఆచూకీ తెలుసుకుని.. సీఎంను కలవాలంటూ మాజీ డీఎస్పీ నళినికి కబురు పంపారు. నేరుగా సీఎం పిలవడంతో ఆమె రేవంత్‌రెడ్డిని కలిశారు. నళినికి పోలీస్ శాఖలో గతంలో ఆమె పనిచేసిన హోదాకు తగ్గకుండా ఉద్యోగం ఇచ్చేందుకు ప్రతిపాదించగా.. నళిని తిరస్కరించారు. ప్రస్తుతం ఆమె అధ్యాత్మిక మార్గంలో ఉన్నానని, ఉద్యోగం చేసుందుకు తాను సిద్ధంగా లేనని స్పష్టం చేశారు. పోలీస్ ఉద్యోగానికి అవసరమైన ఫిట్‌నెస్‌తో తాను లేనని చెబుతూ.. ప్రభుత్వం సహాయం చేయాలనుకుంటే వేద విద్య ప్రచారం కోసం సహాయం చేయాలని అడిగారు. దీనికి సంబంధించి రెండు వినతిపత్రాలను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. నళిని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి దాదాపు 7 నెలలు అవుతున్నా.. ఆమె చేసిన వినతులపై ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఆమె మరోసారి ప్రభుత్వానికి లేఖ రాశారు. కొంచెం ఘాటైన పదాలను ఉపయోగిస్తూ ఆమె లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

నళిని రాసిన లేఖ ఇదే..

ప్రభుత్వానికి తాను అందించిన వినతిపత్రాలపై సానుకూల స్పందన రాకపోవడంతో సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌లో ఆమె ఒక పోస్టు పెట్టారు. తనను పీఆర్ స్టంట్ కోసం వాడుకొని వదిలేశారని మాజీ పోలీస్ అధికారి నళిని ఆవేదన వ్యక్తం చేశారు. యాచకులకు ఇచ్చిన విలువ కూడా తనకు రేవంత్ ప్రభుత్వంలో ఇవ్వడంలేదన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కొలువుకు ఎక్కగానే తనకు ఎక్కువ ప్రచారం కల్పించారని.. ఇప్పుడేమో చప్పుడే చేస్తలేదని నళిని పోస్టులో పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జరిగిన సందర్భంలోనూ నా వూసే ఎత్తకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఇంతకీ తన రెండు దరఖాస్తులు బల్ల మీదనే ఉన్నయో లేక చెత్త బుట్టలోకి పోయినవో అనే అనుమానం కలుగుతుందన్నారు. సీఆర్వో, ఓఎస్డీకి ఓ లేఖ రాశానంటూ ఆమె ఫేస్‌బుక్ పోస్టులో పేర్కొన్నారు.

తీవ్ర ఆవేదన..

చిన్నప్పుడు అడుక్కుంటూ ఎవరైనా ఇంటి ముందుకు వస్తే.. ఇంట్లో చల్లన్నం లేకపోతే పైకి వెల్లవయ్య అని మెల్లగా చెప్పేవాళ్లమని.. కనీసం అలాంటి మర్యాద అయినా తనకు ఇస్తారేమో చూడాలని పేర్కొన్నారు. తాను చాలా ఏళ్లుగా ఎవ్వరినీ కలవలేని.. ఉద్యమం చేసేటప్పుడే తనకు చాలా విషయాలు అర్థం అయ్యాయని చెప్పారు. ఒక నెలలో తన పిటిషన్‌పై విచారణ పూర్తి చేస్తారని భావించానని.. ఏడు నెలలు పూర్తైనా ఎటువంటి స్పందన లేకపోవడంతో.. రిమైండ్ లెటర్ రాయాల్సి వచ్చిందని నళిని తెలిపారు. సచివాలయం చుట్టూ తిరిగేంత సమయం, ఓపిక తన వద్ద లేవనే విషయాన్ని రేవంత్ రెడ్డిని కలినప్పుడే చెప్పానని నళిని తెలిపారు

# నెహ్రూ తర్వాత మోడీనే

**ఆర్టికల్ 370రద్దు బీజేపీ ఘనతే..**

పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి జవహర్ లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి నరేంద్ర మోడీ ఘనత సాధించారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లో దేశ వ్యతిరేక శక్తులను పెంచి పోషించేందుకు వీలుగా ఉన్న ఆర్టికల్ 370ని రద్దు చేసి బడుగు, బలహీన వర్గాలు, మహిళలకు హక్కులు కల్పించిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100సీట్లు కూడా సాధించలేదు కానీ రాహుల్ గాంధీ మాత్రం తానే ప్రధానమంత్రి అయిపోయినట్లు ఊహల్లో తేలిపోయారని ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలో ఎన్నికల్లో ఓడిపోయి సంబరాలు చేసుకున్న పార్టీని మ్నొదటిసారి చూశానని కాంగ్రెస్‌ను ఉద్దేశించి ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎలక్షన్ ప్రచారం చేసుకోవచ్చని కానీ దేశ వ్యతిరేక శక్తులు, తీవ్రవాద శక్తులు చాప కింద నీరులా వ్యాపించి బీజేపీకి వ్యతిరేకంగా అనేక కుతంత్రాలు చేశాయన్నారు. ఓడిపోయిన తర్వాత అసహనంతో పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అబద్ధాలు, తప్పుడు ఆరోపణలతో విషం చిమ్మారని ధ్వజమెత్తారు.

ఉగ్రవాదం అణచివేసిన ఘనత మోడీదే..

దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదం, కుటుంబ పాలన, అవినీతి బాగా పెరిగిపోయినట్లు దేశ ప్రజలు గ్రహించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అందుకే మూడుసార్లు ఎన్డీయేకి పట్టం కట్టారన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా అణచివేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్‌లో బాంబుపేలుళ్లతో ప్రజలు వణికిపోయారు. బొగ్గు కుంభకోణం, కామన్ వెల్త్ కుంభకోణం, 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం వంటి అనేక కుంభకోణాలతో సుమారు రూ.12లక్షల కోట్ల అవినీతికి పాల్పడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆయన ఆరోపించారు.

మోడీ ప్రభుత్వంలో దేశంలో అభివృద్ధి పరంగా అనేక మార్పులు వచ్చాయని, రానున్న పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం మరోసారి బయటపడుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. లోక్ సభ జరగకుండా అడ్డుపడటం, రాజ్యాంగం గురించి అబద్ధాలు ప్రచారం చేయడమే లక్ష్యంగా ఆ పార్టీ వ్యవహరించేందుకు సిద్ధమైందని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

## ఉత్తమ రక్త దాత అవార్డు అందుకున్న గొల్లపెల్లి నరేష్

**ొప్పదండి /కరీంనగర్,జులై 21 (అక్షరం న్యూస్ )**

తెలంగాణ రాష్ట్ర ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక కార్యకర్తల రాష్ట్ర స్థాయి అవార్డు ప్రధాన ఉత్సవంలో బాగంగా కరీం నగర్ జిల్లా చొప్పదండి మండల భూపాల పట్నం గ్రామానికీ చెందిన సామజిక కార్య కర్త , లయన్స్ క్లబ్ చొప్పదండి వైస్ ప్రెసిడెంట్, బ్లడ్ డొనేషన్ మోటివెటర్ గొల్ల పెల్లి నరేష్ ని తాను చేసిన సమాజ సేవలకి గాను ఉత్తమ రక్త ధాత అవార్డుతో ముషీరబాద్ ఎం.ఎల్.ఏ. ముఠా గోపాల్, తెలంగాణ రాష్ట్ర ఇంటర్నేషనల్ వైస్ ఆఫ్ ఫెడరేషన్ సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ల చేతుల మీదుగా తీసుకోన్నారు.

ఈ సందర్భంగా గొల్ల పెల్లి నరేష్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ ఉత్తమ రక్త దాత అవార్డు తీసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, అత్యున్నతమైన ఉత్తమ పూరస్కార అవార్డుకు ఎంపిక చేసినందుకు వైశ్య ఫెడరేషన్ కమిటీ సభ్యులకు మరియు వైశ్య మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు సమాజ సేవలో తమ వంతుగా ముందుకు రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రానికి సంబంధించిన సామాజిక కార్యకర్తలు, వైశ్య ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.



అప్రమత్తంగా లేకుంటే నియోజకవర్గాన్ని

# దోచేస్తారు..

ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని చేర్యాలలోని ఆయన నివాసంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాలను జనగామ జిల్లాలో కలిపేందుకు కృషి చేస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలంతా సమష్టిగా కృషి చేయాలని మల్లన్న పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీగా చేర్యాల, కొమురవెల్లి ప్రాంతాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చారు.

ఎట్టి పరిస్థితుల్లో 2 లక్షల

# రుణమాఫీ..!

రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు.

**తుది దశ..**

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ తుదిదశకు చేరుకుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మార్చి వరకు ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని అంచనా వేశారు. ఆ ప్రాజెక్ట్ పూర్తి చేసి, దాని కింద ఉన్న చెరువులను నింపుతామన్నారు. తమ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఏటా జూన్‌లో నోటిఫికేషన్లు ఇచ్చి, డిసెంబర్ వరకు నియమాకాలను పూర్తి చేస్తామన్నారు. సివిల్స్ కోసం ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు రూ.1 లక్ష ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. సబ్బండ వర్గాలకు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కోమటిరెడ్డి ఉద్ఘాటించారు.

**త్వరలో ప్రారంభం..**

హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఆరు లైన్లుగా విస్తరణ జరగబోతుందని మంత్రి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ పనులు సెప్టెంబర్ నెలలో ప్రారంభిస్తామని ఆయన వివరించారు. ఇదే విషయంపై పలు దఫాలుగా కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసామని గుర్తుచేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేస్తోన్న మంచి పనులను చూసి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు చేరుతున్నారని పేర్కొన్నారు. ఏ ఒక్క నేతను పార్టీలోకి రావాలని కోరలేదని, వారే స్వయంగా తమ పార్టీలోకి వస్తున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో చేరికల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## బెదిరింపులకు భయపడకండి.. అండగా నేనున్నా : ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లకు బరోసా



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 21/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులను వేధింపులకు గురి చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హెచ్చరించారు. డబ్బు డిమాండ్ చేస్తూ బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న వారి పై వెంటనే పోలీసులకు ఫిర్యాదు. చేసి, వారిని పట్టించాలని ఆయన కరస్పాండెండ్లకు సూచించారు. గత కొన్ని రోజులుగా రాజేంద్రనగర్ సర్కిల్ వరిధిలోని ఆదిత్య టాలెంట్ స్కూల్, సెంట్ ఆంథోనిస్ స్కూల్, గీతాంజలి జూనియర్ కాలేజీ, వైష్ణవి జూనియర్ కాలేజీలతో పాటు మరికొన్ని పాఠశాలలకు వివిధ విద్యార్థి సంఘాలకు చెందిన నాయకులమంటూ గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చందాలు ఇవ్వాలని, లేని పక్షంలో ఎక్కువ ఫీజులు తీసుకుంటున్నారని, పుస్తకాలు అమ్ముతున్నారని నానా హంగామా సృష్టించి భయభ్రాంతులకు గురిచేస్తుండడంతో వారి వేధింపులు తట్టుకోలేక రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాల ప్రతినిధులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలసి తమ గోడు చెప్పుకున్నారు. దాంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ డిసిపికి ఫోన్ చేసి పాఠశాలల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, పోలీస్ సహకారం అందించాలని సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్, గండిపేట్ మండలాలలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను విద్యార్థి సంఘాల నాయకులమంటూ బెదిరించే వారించే వారిని పోలీసులకు పట్టించి, వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో సీసీ కెమెరాల నిఘా కొనసాగించాలని సూచించారు. ఏ ఒక్క పాఠశాల కరస్పాండెంట్, యజయాని ఆందోళన చెందవద్దని మీకు అండగా నేను ఉన్నాను, ప్రభుత్వం ఉందని దైర్యం చెప్పారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రభాకరాచారి, ఆనంద్, శ్రావణ్ కుమార్, నర్సింహారెడ్డి, ప్రతినిధులు ఎస్. జయప్రకాష్, ఎస్ఆర్.రజినీకాంత్, డా సంజీవ, కరుణాకర్, బోయ లక్ష్మణ్, మనోహర్, కిరణ్, శ్రీనివాస్ రావు, రాజేందర్, సందీప్, మధుసూదన్, భీమయ్య, వాజీద్, సలీమ్, ప్రభునందన్, రఫీ, ఐలయ్య, ప్రకాస్సింగ్, ముస్తాక్, భాస్కర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు

**చొప్పదండి/ కరీంనగర్,జులై 21(అక్షరం న్యూస్ )**

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి అభిషేకం అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టారు.మహిళా భక్తులు అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా మంగళహారతి ఇచ్చి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు జయ జయ మాత జ్ఞాన సరస్వతి మాత అంటూ నినాదాలు చేస్తూ అమ్మవారిని ఆలయం చుట్టూ పల్లకి సేవ నిర్వహించారు.300 మంది భక్తులు పాల్గొన్నారు.అనంతరం ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి,భాష్యం నవీన్ కుమారులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి మంగళ శాసనాలను తెలిపారు అనంతరం అన్న ప్రసాదాలను భక్తులు స్వీకరించారు.



# నాగర్ కర్నూల్ ప్రాంతం నీటితో ఎల్లవేళలా సుభిక్షంగా ఉంటుంది.

**మానవ మనుగడకు గురుబలం తప్పనిసరి, నవగ్రహాల్లో గురువే ప్రధానం.**
**శోభాయమానంగా గురు పౌర్ణమి,గురు పూజ వేడుకలు.**
**శాస్త్రోక్తంగా మహా పూర్ణాహుతి వేడుక, యాగశాల ప్రదక్షిణలు.**
**భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు.**

నాగర్ కర్నూల్ జూలై 21(అక్షరం న్యూస్)

మానవ జన్మ కుండలిలో నవగ్రహాల్లో గురు బలం, గురు శుభ స్థానం ఉచ్చ స్థితిలో ఉన్నట్లయితే మానవ జీవిత పోకడ విశేషంగా కొనసాగుతుందని శ్రీ జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి అన్నారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌంనగర్ కాలనీలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు 83వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం లో భాగంగా గురు పౌర్ణమి వేడుకలు శోభాయమానంగా నిర్వహించారు. ఈహోమాల వల్ల దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందనీ అన్నారు. ఈ హోమయాగాలతో ఈ ప్రాంతమంతా విశేషమైన ఆక్సిజన్ కలిగి ఉంటుందని అన్నారు ఈ ప్రాంతంలో నివసించే వారికి రోగ బాధల నుండి నివారణ జరుగుతుందన్నారు.సాయంత్రం శ్రీ రాధా గోవిందా పట్టాభిషేక కార్యక్రమం కన్నుల పండుగగా వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేదమంత్ర చరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు.లోక కళ్యాణకారుడు లోకాభిరాముడు శ్రీ వెంకటేశ్వర స్వామి మానవ రూపంలో శ్రీకృష్ణునిగా జన్మించాడని అన్నారు. లోకకళ్యాణార్థమై మానవ జీవన విధానాన్ని ప్రత్యక్షంగా మానవ రూపంలో కౌరవ పాండవుల తో చూపించారని అన్నారు.

గురువులలో మొదటగా వశిష్ట మహర్షి స్వామివారిని తీసుకుంటారని ప్రతి ఒక్కరికి గురువు సూచించిన మార్గంలోనే నడవవలసి ఉంటుందని గురువును నమ్మిన వారిని గురు బలం ఉన్నవారికి జీవన ప్రయాస క్షేమంగా జరుగుతుందన్నారు. ఇటీవల ఈనెల ఏడు నుండి ఈరోజు వరకు నిర్వహించిన ప్రత్యేక హోమాలు, సామవేద యజుర్వేద ఋగ్వేద అధర్వణ వేద రామాయణం భాగవత పారాయణాలు 800 మంది బ్రాహ్మణులచే ప్రత్యేకంగా చేసిన యాగం పూజలకు సంపూర్ణ ఫలితం పొందుటకు మహా పూర్ణవతి కార్యక్రమాన్ని వేద మంత్రచరణల మధ్య వేదమూర్తులైన బ్రాహ్మణులచేశాస్త్రోక్తంగా నిర్వహించారు. అతిరుద్రం ఆయుత చండి రామాయణ భాగవత పారాయణాలు విశేషంగా మొదటిరోజు గణపతి హోమంతో ప్రారంభించి, సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం, అష్టగణపతి హోమాలు,కుబేర సహిత ధన్వంతరి హోమాలు, శ్రీలక్ష్మీ సహిత చండీ హోమాలు,సుదర్శన పాశుపత లక్ష్మీనారాయణ నవగ్రహోమాలు,సూర్య సరస్వతి హోమాల, సూర్య నమస్కారాలు,అమృత పాశుపత మృత్యుంజయ రుద్రహోమాలు,సర్వసూక్త సహిత సంతాన గోపాల హోమాలు, మన్యుసూక్త హోమాలు,సుబ్రహ్మణ్య హోమాలు,రుద్రహోమాలు, చండీ హోమాలు, నవగ్రహ మరియు నక్షత్ర హోమాలు, అష్టలక్ష్మి సహితచండీ హోమాలు,శ్రీసుదర్శన సహిత లక్ష్మీనారాయణ హోమాలు,పుత్రకామేష్టి హోమాలువిశేషంగా శాస్త్రి బ్రాహ్మణాలచే నిర్వహించారు.రాధాకృష్ణ వివాహ మహోత్సవం, రాధా గోవిందా పట్టాభిషేక మహోత్సవాలు విశేషంగా జరిగాయి, ఇటీవల నిర్వహించిన అన్ని హోమాలలో పాల్గొన్న దంపతులు భక్తుల అందరూ మహాపూర్ణాహుతి కార్యక్రమానికి వచ్చారు. వేద గోష మధ్య వేదమంత్రచరణల తో మహా పూర్ణవతి కార్యక్రమాన్ని శోభయానంగా నిర్వహించారు.శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి వారిని యాగ మంటపం నుండి యాగశాల వరకు పల్లకి సేవలో ఊరేగింపు చేశారు. అనంతరం స్వామి వారు



పూర్ణాహుతి కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు. హోమం యాగం యొక్క విశిష్టతను వివరిస్తూ నాగర్ కర్నూల్ ప్రాంతం ఎల్లప్పుడూ కూడా నీటితో సమృద్ధిగా ఉంటుందని కరువు కాటకాలు లేకుండా ఎప్పటికీ నీరు లభ్యత కొనసాగుతుందని అన్నారు. హోమయాగల
విశిష్టతను వివరిస్తూ
శ్రీరామ రాజ్యం మన దేశంలోనే కాకుండా ప్రపంచమంతా రామరాజ్యం రావాలనే శ్రీరామ పట్టాభిషేకం ముఖ్య ఉద్దేశ్యమని,వాల్మీకి రామాయణం గాయత్రి ఛందస్సుతో దివ్యకరుణామృతవాహిన రాముడు, ఎంతో మనోహరమైన పాలనను అందించరాని అన్నారు. శ్రీకృష్ణుడు ధర్మాన్ని రక్షించి ధర్మం పాలన విశిష్టణం జీవిత కాలంలో తెలిపారు అన్నారు. రామనామమేరామకీర్తనమే.అంత ఎందుకు "సర్వమ్ రామమయం జగత్" అని పరిపాలించిననిలువెత్తు ధర్మ మూర్తి, అటువంటి ధర్మమూర్తి సామ్రాజ్య స్థాపన చూపించారన్నారు.గురు పాద పూజ,అవబృతి స్నానం, నాగర్ కర్నూల్ పట్టణ ప్రముఖులను శాలలతో సన్మానించారు. వైభవంగా వేద బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 83వ విశ్వశాంతి యాగ హోమాలకు భక్తులు ధన రూపేనా ద్రవ్యరూపేనా వస్తురూపమైన సహకరించిన భక్తులకు వేద ఆశీర్వచనం ఆశీర్వాద నాశనం చేశారు.నేటి వరకు సహకరించిన దాతలకు,సేవకులకు భక్తులకు యువత మహిళలను స్వామివారి ఆశీస్సులు అందజేశారు. రేపు సోమవారం నాడు ఉదయం పదిన్నర గంటలకు సామూహిక కుంకుమార్చన ప్రత్యేకంగా ఉంటుందన్నారు. పాల్గొన్న భక్తులందరికీ స్వామివార్లకు నివేదించిన ముత్యాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.సాయంత్రం శ్రీకృష్ణునికి ఉట్టి కొట్టే కార్యక్రమం శ్రీ రాధాకృష్ణుల వారికి పుష్పయాగ కార్యక్రమం ప్రత్యేక పూజలు వేదమంత్రచరణల మధ్య ఉంటాయని తెలిపారు.

# పాలకుర్తి మండలం లో పర్యటించిన రామగుండం ఎమ్మెల్యే






**జ్యోతి నగర్ జులై 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

పాలకుర్తి మండలం లో నెలకొన్న ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి అనే సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు ఆదివారం పాలకుర్తి మండలం లో పరిధిలో వేమునూరు కుక్కల గూడూరు విశాల తక్కలపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యామని ఎటువంటి అవినీతి లేకుండా పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ఈ ప్రభుత్వం తీయమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమలు చేసిన రైతు రుణమాఫీ పథకం రైతులకు ఏ విధంగా అందాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు వివరించారు రాష్ట్ర ప్రజల సంక్షేమ అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వం దేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తుందన్నారు రానున్న రోజుల్లో రామగుండం నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులు వివిధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

## - ప్రత్యేక పూజలలో పాల్గొన్న జిఎం దంపతులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 21 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటినరీకాలని లో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకల ఘనంగా నిర్వహించి ఆలయంలో ప్రత్యేక విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధనార్చకులు శ్రీ గోవర్ధనగిరి వేణు మనోహర చార్యులు సాయిబాబా ఆలయ అర్చకులు శ్రీ గోవర్ధనగిరి శ్యాం సుందర చార్యుల చే ఉదయం.5:00 గంలకు నగర సంకీర్తన తో మొదలై పూజ కార్యక్రమములు 7:00గం లకు శతఘటాభిషేకం..అభిషేకం.. సహస్రనామార్చన జరిపించారు.అనంతరం మధ్యాహ్నం హారతి తీర్థ ప్రసాదములు వితరణ. మహా అన్న ప్రసాదం వితరణ కీర్తేశేషులు కే విశ్వేశ్వర్ రావు లవకుమార్ కుటుంబ సభ్యులు కొసరాజు వెంకట అనిల్ కుమార్ భాగ్యలక్ష్మి దంపతుల వారి చే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 జిఎం ఎన్ సుధాకర్ రావు అలివేని దంపతులు..ఆలయ కమిటీ ఛైర్మన్ వనం రామచెందర్ రావు, వర్కింగ్ చైర్మన్ గంట వెంకటరమణరెడ్డి, ఆలయ కార్యదర్శి ముప్పిడి రవీందర్, కోశాధికారి విశ్వేశ్వర్ వైస్ చైర్మన్ కాట%శీ% సత్యం, కోరకొప్పుల తులసి రాంగౌడ్, తిప్పర్తి రవీందర్ రెడ్డి జాయింట్ సెక్రటరీ వేగోలపు సత్యనారాయణ గౌడ్, ఎస్ ఓ టి జి ఎం గుంజపడుగు రఘుపతి దంపతులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శాకాంబరీ అలంకరణలో భద్రకాళి

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 21(అక్షరం న్యూస్):**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో భద్రకాళి అమ్మవారు శాకాంబరీ అలంకరణలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. గురు పౌర్ణమి నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ అర్చకులు మొగిలిపాలెం రాంబాబు ఆధ్వర్యంలో భద్రకాళి అమ్మవారికి నిత్యాహ్నికం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారిని వివిధ కూరగాయలతో శాకాంబరీ దేవి గా అలంకరించారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్సై జి అశోక్ రెడ్డి




**ఓదెల/ పెద్దపల్లి జులై 21(అక్షరం న్యూస్)**

గడిచిన మూడు రోజుల నుంచి మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలని ఎస్సై జి అశోక్ రెడ్డి కోరారు. రైతులు వర్షం పడుతున్నప్పుడు కరెంటు మోటార్ల వద్దకు వెళ్లకూడదని, మానేరు వాగులు ఉదృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున పరివాహక ప్రాంతాలైన గుండ్ల పల్లె కనగర్తి పొత్కపల్లి, అదేవిధంగా రూపు నారాయణపేట ఇందుర్తి గుంపుల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరార వ్యవసాయ కూలీలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు వర్షాలు విస్తారంగా పడుతున్నందున. విద్యుత్ స్తంభాలు నానిన గోడలను తాకకూడదని, సూచించారు. పాత ఇంటి గోడల వద్ద ఉండకూడదన్నారు. ప్రయాణ నమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయినా రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు.చెరువులు, వాగులు, కుంటలు నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహిం చినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదని కోరారు ఏదన్నా ప్రమాదం ఏర్పడితే 100కు డయల్ చేయాలని కోరారు

# గేట్ వాల్వ్ గుంతలో చేరిన మురుగునీరు,

## పైపులైన్ లోకి చేరి కలుషితం అవుతున్న తాగునీరు...





**మహబూబాబాద్ /గార్ల /జులై 21/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, చిన్నకిష్టపురం గ్రామపంచాయతి, దేశ్యతండ గ్రామ ప్రజలకు సరఫరా చేస్తున్న మంచినీరు కలుషితం అవుతుంది. గేట్ వాల్వ్ వద్ద వాల్ చెక్ పైపులు లికేజి మూలంగా గుంతలో వృధా నీరు, మురికి నీరు చేరి మురికిగా మారుతుంది. మురుగునీరు పైపు లైన్ లోకి చేరి తాగునీరు కలుషితం అవుతుంది. వర్షాల సమయం లో మురికి నీరు సరఫరా ఎక్కువగా అవుతుంది. సంవత్సరాలు గడుస్తున్న ఈ సమస్య పరిస్కారం కావడంలేదు. ఈ కలుషిత నీరు తాగి ప్రజలు జ్వరాలు, వీరేచనాలు బారిన పడుతున్నారు. ఈ సమస్యను గతంలో అనేక సార్లు ఎంపీడీఓ,మరియు గ్రామపంచాయతీ ప్రత్యేకధికారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిస్కారం దొరకలేదు. స్వచ్ఛమైన మంచినీరు అందించాలని, గేట్ వాల్వ్ వద్ద కలుషితమవుతున్న మురుగునిటీ సమస్య ను తక్షణమే పరిస్కార చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మాజీ ఎంపీటీసీ ని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 21(అక్షరం న్యూస్ ):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తాఫాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ తాళ్ల నారాయణ నాలుగు రోజుల క్రితం తాటిచెట్టు పై నుండి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. కాగా హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఆదివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ గాయపడ్డ నారాయణతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని చెప్పాడు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు గజ్జెల రమేష్, నేతుల మోహన్, జక్కుల అనిల్, నేతుల కుమార్, దాసరి లక్ష్మీపతి, విష్ణు తదితరులు ఉన్నారు.



# కార్మిక సిబ్బందికి రెయిన్ కోట్ లను పంపిణీ చేసిన బిజెపి యువ నాయకులు....!

**మంద శేఖర్ గౌడ్ ను అభినందించి కృతజ్ఞతలు తెలిపిన గ్రామపంచాయతీ కార్మిక సిబ్బంది.**




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 21 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామ పంచాయితీ కార్మికులకు ఆదివారం రోజున రెయిన్ కోట్ లు పంపిణీ చేసిన బిజెపి యువనాయకులు మంద శేఖర్ గౌడ్ ఎడతెరపి లేకుండా రెండు రోజులుగా కురుస్తున్న వానలో సైతం తమ విధులు నిర్వహిస్తున్న వట్టెముల గ్రామ పంచాయితీ కార్మికులకు గ్రామ యువ నాయకులు మంద శేఖర్ గౌడ్ వారికి రెయిన్ కోట్ లను అందించడం జరిగింది. వారిని వారి సేవలను గౌరవించడం పట్ల గ్రామపంచాయతీ సిబ్బంది మంద శేఖర్ గౌడ్ ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపిన గ్రామపంచాయతీ సిబ్బంది.
ఈకార్యక్రమంలో గ్రామపంచాయితి సిబ్బంది నర్సయ్య, చెంద్రయ్య మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారూ

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ జులై 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్గాం మండలంలో ఆదివారం రామగుండం ఎమ్మెల్యే వక్కాన్సింగ్ పర్యటించారు. రైతులతో కలిసి పంట వర్షం తదితర వివరాలు తెలుసుకున్నారు. వడ్డీ రుణమాఫీ విషయమై రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.లిఅంతర్గాం మండల రైతంగంతోని కలిసి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూలి 31 వేల కోట్ల రైతులకు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అన్నారు
రైతులపై చట్టని తీసుకొచ్చి ప్రైవేటీకరణ బిజెపి చేస్తుంటే కింటల్ కి 14 కిలోలు కోత కోసి రైతుల నోట్ల మన్ను పోసిన గత ప్రభుత్వం కే దక్కింది పంట సమయం దగ్గరకు వచ్చింది రైతులను ఆదుకునే దిశలో ఈరోజు రైతులు రుణమాఫీ ముందస్తుగా లక్ష రూపాయలు రుణమాఫీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమ్ కి ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు కి వివిధ మంత్రివర్యులకు ధన్యవాదాలు రైతుల పక్షాన తెలిపారు బిజెపి ప్రభుత్వంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు అన్యాయం తప్ప న్యాయం జరగలేదు అంతర్గం మండలంలో ప్రతి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు వివిధ విభాగాల నాయకులు కార్పొరేషన్ కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గురుపౌర్ణమి రోజు పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -21(అక్షరం న్యూస్ )**

గురుపౌర్ణమి రోజున అపూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పటు చేశారు.సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువులకు స్థానమును ఇవ్వడం అనేది మనందరికీ తెలిసినదే గురు పౌర్ణమి రోజున గురువులను పూజించుకోవడం ద్వారా నాటి విద్యార్థులు వారి యొక్క ఔనత్యంను చాటుకున్నారు.

ముస్తాబాద్ జిల్లా పరిషత్ పా ఠశాలలో విద్యనభ్యసించిన 2008-2009 పదో తరగతి బ్యాచకు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం అదే పాఠశాలలో సందడిగా సాగింది.ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డ సుమారు 76 మంది పూర్వ విద్యార్థులు దాదాపు దశాబ్దా0 తర్వాత చదివిన పాఠశాలలోనే కలుసుకుని చిన్ననాటి బాల్యస్మృతులు గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ ఆలింగనాలు..పలకరింపుల తో యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఒకరికొకరు తమ ఫోన్ నెంబర్లు ఇచ్చిపుచ్చుకున్నారు. సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు.ఆనాటి గురువులను పాద పూజ చేసి .శాలువాలు కప్పి పూలమాల వేసి సన్మానించారు. గురువుల ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా గురువులు నేర్పిన విద్యాబుద్ధులను నెమరువేసుకున్నారు. గురువులు నేర్పిన విద్యతోనే సమాజానికి సేవ చేస్తూ నేటి తరానికి ఆదర్శంగా ఉంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో స్థిరపడి ఉన్నా మని దీనికి కారణం ఆరోజుల్లో గురువులు నేర్పిన క్రమశిక్షణే అన్ని కొనియాడారు

ఈ అపరుప క్షణాలను సెల్‌ఫోనలలో బంధించారు. అనంతరం ఆత్మీయ విందు ఆరగించారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు వెంకటేష్, నజీర్, రాజు, నరేష్, శ్రీకాంత్, హర్షద్, బాబు, గణేష్, నాంపల్లి, స్వర్ణ లత, నల్ల రేఖ, మౌనిక, అప్పుడు విద్యా బోధన అందించిన గురువులు పాల్గొన్నారు

## శ్రీ దత్త సాయి క్షేత్రంలో గురు పౌర్ణమి వేడుకలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 21(అక్షరం న్యూస్):**

గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం వేకువ జాము నుంచే భక్తులు సాయిబాబా ఆలయానికి పోటెత్తారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి లోని శ్రీ దత్త సాయి క్షేత్రంలో గురు పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ దత్త సాయి మందిరంలో సాయిబాబాకు ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు కొండ్ర కోటేశ్వర చార్యులు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు మందిరానికి చేరుకొని బాబాను దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలవకుండా ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కూన బిక్షపతి, సూర్య ప్రకాశం, గద్ద కొమురెల్లి, మాడిశెట్టి తారాబాయి, మండల సురేందర్, మేకల వెంకన్న, డాక్టర్ సుధాకర్, చంద్రశేఖర్ గుప్తా, మార్పాటి రామ్ రెడ్డి, కొంగల రామచంద్రారెడ్డి, మీస రాజు, భూపతి సుధాకర్, ఆదరి శ్రీనివాస్, శిఖ బాబు, కూన చంద్రయ్య, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ వర్షాలు సమృద్ధిగా కురవడం తో రైతన్నలు ఆనందం

### భారీ వర్షంలో కూడా నాట్లు



**ఓదెల/ పెద్దపల్లి జులై 21(అక్షరం న్యూస్)**

మండలంలోని రైతులు ఆనందంతో ఉప్పంగి పోతున్నారు ఏకకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ అదేవిధంగా వర్ణదేవుడు సమృద్ధిగా వర్షాలు కురిపించడంతో రైతన్నలు ఆనందం పట్టలేక పోతున్నారు భారీ వర్షం ను సైతం లెక్కచేయకుండా వరి నాట్లు జోరుగా వేస్తున్నారు గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు నిండి పంటలు సమృద్ధిగా పండుతాయని ఆనందం వ్యక్తం చేస్తున్నా రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీ రైతుబంధు అదేవిధంగా సన్నవరికి 500 రూపాయల ప్రోత్సాహం అంటి అనేక కార్యక్రమాలు 31 వేల కోట్లతో రుణమాఫీ 15 వేల కోట్లతో రైతు భరోసా 7000 కోట్లతో రైతు బీమా ఆర్ గ్యారంటీలో 500 కే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్లు ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఇప్పటికే ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలులోకి తెచ్చింది వీటికి బడ్జెట్లో నిధులు కేంద్రం బడ్జెట్ పీఎం ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి వచ్చే నిధులను పరిగణంలోకి తీసుకొని ఇందిరమ్మ ఇల్లు పథకానికి నిధులు ఖరారు చేయనుంది. అయితే మహిళలకు నెలకు 2500 నిరుద్యోగ భృతి వంటి పథకాలకు ఈ బడ్జెట్ లో చోటు కల్పిస్తున్న లేదా అన్నది చూడాల్సి ఉంది ఏది ఏమైనా రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల సంక్షేమ పథకాలతో పాటు సమృద్ధిగా పాలన అందిస్తుందని రైతంగం ఆనందం వ్యక్తం చేస్తుంది

## ఓదెల మండలానికి బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శులు

**ఓదెల./ పెద్దపల్లి , జూలై 21(అక్షరం న్యూస్)**

మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్య దర్శులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసింది ఈ నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు బదిలీపై నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శులు. అబ్బిడిపల్లి కార్యదర్శిగా సతీష్, బాయమ్మపల్లి కార్యదర్శిగా శ్రీనివాస్, బీమారపల్లి. కార్యదర్శిగా బి. శ్రీనివాస్, గోపరపల్లి కార్యదర్శిగా నాగరాజు, గూడెం కార్యదర్శిగా రవీందర్, గుంపుల కార్యదర్శిగా రాకేశ్ వర్మ, గుండ్లపల్లి కార్యదర్శిగా అర్చన, హరిపురం కార్యదర్శిగా భాస్కర్, ఇందుర్తి కార్యదర్శిగా వేణు, జీలకుంట కార్యదర్శిగా నయిమ్ మహ్మద్, కొలనూర్ కార్యదర్శిగా శ్రీనివాస్, పెద్ద కొమిర కార్యదర్శిగా శ్రీకాంత్, లంబాడితండా కార్యదర్శిగా సతీష్, మడక కార్యదర్శిగా జ్యోతి, నాంసానిపల్లి కార్యదర్శిగా శంకర్, ఓదెల కార్యదర్శిగా చంద్రారెడ్డి, పిట్టల ఎల్లయ్యపల్లి కార్యదర్శిగా అమూల్య, రూపునారాయణపేట కార్యదర్శిగా సమ్మ య్య, శానగొండ కార్యదర్శిగా రామచంద్రారెడ్డి, ఉప్పరపల్లి కార్యదర్శిగా సౌజన్యలను నియమించారు. ఈ సందర్భంగా బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శులు పదవి బాధ్యతలు చేపట్టనున్నారు




## ప్రభుత్వ కార్యాలయయల్లో, మోదీ, బండి సంజయ్ చిత్ర పటాలు ఏర్పటు చేయాలి

### బీజేపీ కోలా కృష్ణ గౌడ్ డిమాండ్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -21(అక్షరం న్యూస్ )**



ముస్తాబాద్ మండల కేంద్రములో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్ర పటాలని పెట్టాలని ముస్తాబాద్ మండల బిజెపి నాయకులు కోల కృష్ణగౌడ్ ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు.. ప్రోటోకాల్ ప్రకారం మన భారత ప్రధానమంత్రి నియోజకవర్గం పార్లమెంటు సభ్యుల ఫోటోలు పెట్టడం సరైనది అని వారంరోజుల వ్యవధిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఫోటోలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో అట్టి ప్రభుత్వ అధికారులను నిలదీయడం జరుగుతుందని మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు

## ఎస్ ఐ ని సన్మానించిన పద్మశాలి సేవ సంఘము




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -21(అక్షరం న్యూస్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన గణేష్ ను ఆదివారం పద్మశాలి సేవ సంఘం మండల అధ్యక్షులు గూడూరి భరత్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు ఎస్ఐ కి పూల బొకే అందచేసి శాలువాతో సన్మానించారు. అనంతరం శు భాకాంక్షలు తెలిపారు పద్మశాలి కులస్తుల ను పరిచయం చేస్తూ మండల విషయాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో తుమ్మ.రాజేందర్ తడక.బాలకిషన్ చిలివేరి.ప్రశాంత్ దేవనందం ప్రభాకర్ భూమేష్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జులై 21**

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తంగా ఉండాలని రఘునాథపల్లి ఎస్సై డి,నరేష్ అన్నారు. ఆదివారం మండలంలోని కోడూరు వాగు ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఓ ప్రకటనలో మాట్లాడుతూ. భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో రఘునాథపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచించారు. విద్యుత్ స్థంబాల వద్దకు, ఇంట్లో ఎలక్ట్రిక్ వస్తువుల నుంచి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడితే 100కి లేదా8712685211, నంబర్ల ను సంప్రదించాలని సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమానికి కట్టుబడి ఉంది : బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 21/ అక్షరం న్యూస్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఆయనను శంషాబాద్ మండల జెడ్పీటీసీ రాజు ముదిరాజ్, మాజీ ఎంపీపీ మల్లేష్‌లు జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ తరపున తన వంతుగా అందరి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందుకు న్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు: జమీల్ అహ్మద్



**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి/ఎల్లారెడ్డి/అక్ష రంన్యూస్:**

ఆపదలో ఉన్న వారిని ఆదు కుంటూ అత్యవసర సమయంలో అత్య ధిక సార్లు రక్తదానం చేసిన వారిని గుర్తిస్తూ హైదరాబాదులో ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ వారి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో తాడ్వాయి మండల కేంద్రం లోని సంగోజి వాడి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎల్లారెడ్డి పట్టణ కేం ద్రానికి చెందిన జమీల్ అహ్మద్ కు రాజ్యస భ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ము షీరాబాద్ ఎమ్మెల్యే మూట గోపాల్ సన్మా నించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఐవీఎఫ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీ యమని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రక్త దానం ద్వారా సామాజిక సేవలను అంది స్తున్న వారికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పా టు చేసినందుకు ఉప్పల శ్రీనివాస్ గుప్తా కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యం లో తల సేమియా చిన్నారుల కొరకు 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు నమోదు కావడానికి కృషి చేసి న డాక్టర్ బాలు బృందాన్ని ప్రత్యేకంగా అభి నందించారు భవిష్యత్తులో మరిన్ని రక్తదా న శిబిరాలను ఏర్పాటు చేసి ఆపదలో ఉ న్న వారిని ఆదుకోవాలని కోరారు ఈ కార్య క్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ స న్మాన గ్రహీతలు డాక్టర్ పుట్ల అనిల్ జమీల్ అహ్మద్ వెంకటరమణ గంప ప్రసాద్ ఎర్రం చంద్రశేఖర్ శ్రీకాంత్ రెడ్డి సాయి కిరణ్ తది తరులు పాల్గొన్నారు

## అల్వాల్ లో జాక్వార్ షోరూం ఓపెన్...



**అక్షరంన్యూస్, ఆల్వాల్ :**

అల్వాల్ పరిధి లో జాక్వార్ డిసి షోరూమ్ ని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రల డిస్ట్రిబ్యూటర్ సూర్య ఇంటర్నేషనల్స్ అధినేత డా . పెండ్యాల హరినాద్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాక్వార్ బ్రాండ్ హెడ్ అభిజిత్ సింగ్, షో రూమ్ ప్రొప్రైటర్ భరత్ కుమార్ చౌదరి, సురేష్ చౌదరి పాల్గొన్నారు. నూతన షోరూం ను ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. గృహ నిర్మాణాల ను దృష్టిలో ఉంచుకొని అల్వాల్లో షోరూం ప్రారంభించినట్లు తెలిపారు. మహాలక్ష్మి ట్రేడర్స్, ఆర్కిటెక్టు, డిజైనర్లు, రిటైలర్లు వినియోగదారుల కోసం అన్ని స్నానపు సొల్యూషన్స్ అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. అత్యంత నాణ్యమైన మన్నికైన నూతన ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. గత 60 సంవత్సరాల క్రితం జాగ్వర్ సంస్థను ప్రారంభించామని మేకిన్ ఇండియా లో ఇది భాగస్వామ్యమని అన్నారు. భారతదేశంలో పాటు 66 దేశాలలో తమ ఉత్పత్తులకు మంచి ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు.జాక్వార్ శానిటరీవేర్, కన్సీల్డ్ సిస్టెర్న్లు, లైటింగ్, ఎస్కో ఇడిఎస్, వెల్నెస్, షవర్ ఎన్ క్లోజర్లు, గీజర్లు అధునాతన ఉత్పత్తులు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు.

## ముదిరాజుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలం : జ్ఞానేశ్వర్ ముదిరాజ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 21/ అక్షరం న్యూస్ :**

రాష్ట్రంలో ముదిరాజులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. నూతనంగా రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంచిరేవుల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నార్సింగి మున్సిపల్ చైర్మన్‌మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్‌బాబులను సన్మానించారు. ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారమే ధ్యేయమన్నారు. కాంగ్రెస్ నాయకత్వానికి ముదిరాజ్‌ల సమస్యలు తెలుసని, ప్రభుత్వం సైతం వారి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందన్నారు. రాష్ట్రంలో ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో ఉన్నారని వివరించారు. వారికి ప్రభుత్వ పథకాలను చేరువ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్, తమ్మలి నర్సింహా, గండిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, లంకల పాపి రెడ్డి, గండయ్య, యాదగిరి, నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ లు, ముదిరాజ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహెూత్సవంలో పాల్గొన్న మేయర్ లత ప్రేమ్ గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 21/ అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరూ వన మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటి సంరక్షించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ లత ప్రేమ్ గౌడ్,

కార్పొరేటర్ భూపాల్‌గౌడ్ అన్నారు. ఆదివారం వన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా 8 వ డివిజన్ లో కాలనీవాసులు అందరితో కలిపి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, శైలజ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు..

## శిథిలావస్థలో ఉన్న ఇండ్లపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



పెద్దపల్లి టౌన్ జూలై 21 అక్షరం న్యూస్

మట్టి గోడలు గుడిసెలు పురాతన పాడుబడిన ఇండ్లల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాలకు మట్టి గోడల తడిచి నానడం వల్ల పడిపోవడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ ప్రజలకు సూచించారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గత కొద్ది రోజుల నుండి కురుస్తున్నటువంటి అతి భారీ వర్షాల పట్ల పెద్దపల్లి పట్టణంలోని 12,16, 32, వార్డులో శిథిల వ్యవస్థలో ఉన్నటువంటి ఇండ్లు కూలిపోవడం జరిగింది అట్టి ఇండ్లను ఆదివారం రోజున మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ రిస్క్ టీం సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగింది అలాగే మినీ ట్యాంక్ బండ్ పరిశీలించారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డులలో ఉన్నటువంటి పురాతన ఇండ్లు కూలిపోవడం జరిగిందని ఎటువంటి ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం కానీ జరగలేదని అట్టి ఇండ్లలో ఎవరు నివసించడం లేదని ఇండ్లలో ఉన్నటువంటి వారిని త్వరగా పునరావాస కేంద్రానికి తరలించడం జరుగుతుందని అన్నారు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు మీయొక్క వార్డులలో ఉన్నటువంటి పురాతన ఇండ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అటువంటి ఇల్లు ఏమైనా ఉన్నట్లయితే మా టోల్ ఫ్రీ నెంబర్ 63031 27484 ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు అలాగే రంగంపల్లి రాజీవ్ రహదారి వద్ద గల కాల్వర్టును పరిశీలించారు పెద్దపల్లి పట్టణ ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని అన్నారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల మా మున్సిపల్ సిబ్బంది 24ఐ7 సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో 16 వ వార్డు కౌన్సిలర్ రాజాం మహాంత కృష్ణ జూనియర్ అసిస్టెంట్ దేవానంది రమాకాంత్ రిస్క్ టీం సభ్యులు బండి అనిల్ లక్ష్మీ నరసయ్య అనాసి శ్రీకాంత్ ఆరెముల్ల శంకర్ సింగారపు శ్రీనివాస్ జగత సత్యం వేముల సుధాకర్ శానిటేషన్ జవాన్ వేణు లల్ తదితరులు పాల్గొన్నారు

## కోట సమ్మయ్య కుటుంబానికి రూ 50వేలు అందించిన మాజీ ఎమ్మెల్యే



పెద్దపల్లి టౌన్ జూలై 21 అక్షరం న్యూస్

పెద్దపల్లి తిలక్ నగర్ కు చెందిన కోట సమ్మయ్య గౌడ్ 32 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆదివారం రోజున వారి ఇంటికి వెళ్లి కోట సమ్మయ్య గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి రానున్న రోజుల్లో వారికి అండగా ఉంటానని తెలిపారు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అలాగే 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ 12వ వార్డు కౌన్సిలర్ నాంసాని సరేష్ బాబు ఉన్నారు

## ముువ్వ విజయ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన వడ్లమూడి దుర్గాప్రసాద్...



మహబూబాబాద్ /గార్ల /జులై 21/అక్షరం న్యూస్...

తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ముువ్వా విజయ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన గార్ల మండల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ గార్ల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు, యాకుబ్ పాషా,గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





**గురువు అనుగ్రహసేవలో రాజకీయ నాయకులు....!**

**గురు పౌర్ణమిని పురస్కరించుకొని వ్యవస్థాపకుడు వారాల దేవయ్య పోలీస్ శాఖ వారిని రాజకీయ నాయకులను ఘనంగా శాలువాతో సత్కరించి వేద పండితులచే ఆశీర్వచనం ఇచ్చినాడు.**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 21 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం మార్కండేయ నగర్ సాయి బాబా మందిరం ఆవరణలో ఆదివారం రోజున ఉదయం 5-30 గంటలకు కాగడ హారతి జరిగినది. ఉదయం 7 గంటలకు శ్రీ సాయిబాబా క్షీరాభిషేక పూజ ముఖ్య అతిథి స్థానిక ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్. ఆది శ్రీనివాస్ ఘనంగా ఆహ్వానించి వారికి పూర్ణకుంభ స్వాగతం పలకడం జరిగింది. ఆహ్వానితులకు సాయి సంస్థాన్ కమిటీ వారికి శ్రీ సాయి గురు పూర్ణిమ ఉత్సవ కంకణ ధారణ. జరిగింది.జిల్లా షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ తరుపున నటుడు కనపర్తి హనుమాన్, మరియు చిలుముల రమేష్, బహూకరించగ ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, చేతుల మీదుగా బంగారు కంకణం సాయి సంస్థాన్ అధ్యక్షులు వారాల దేవయ్య కి బహూకరించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం లో వేములవాడ పోలీస్ శాఖ ఏ.ఎస్.పి శేషాద్రిని పాల్గొన్నారు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పండిత సన్మానం జరిగినది.తదుపరి క్షీరాభిషేక ప్రారంభం జరిగినది.

ఉదయం 10 గంటలకు భక్తి సంగీత విభావరి కార్యక్రమము రఘు బృందం సిరిసిల్ల వారిచే జరిగినది. మరియు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ మరియు బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మరియుమాజీ సర్పంచ్ పొలాస నరేందర్ మరియు అల్లాడి రమేష్ భక్తులకు అన్నదాన కార్యక్రమా మునూ ప్రారంభించరు ఇందులో భాగంగా సుమారు 30000.మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగినది.

ఇట్టి కార్యక్రమంలో శ్రీ షిర్డీ సాయిబాబా సేవా సంస్థ కమిటీ సభ్యులు వ్యవస్థాపక



అధ్యక్షులు వారాల దేవయ్య, ఉపాధ్యక్షులు కొనమ్మ గారి నాగారాజు, కార్యదర్శి గంప రాజేందర్, కోశాధికార్లు కూర రమేష్, బండారి కుమార్, సంస్థ సభ్యులు ఎంబేరి నర్సయ్య, తో వెంకటేష్, నాగుల యాదగిరి, రైకాన పాట శ్రీనివాస్, మరియు భక్తులు పుర ప్రముఖులు దాతలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమం లో సుమారు 200 మంది భక్తులు సేవ చేయడం జరిగింది. శ్రీ షిరిడి సాయి బాబా సంస్థాన్ అభివృద్ధిలో పాలుపంచుకున్న ప్రజా ప్రతినిధులకు పాత్రికేయ మిత్రులకు. ముఖ్యదాతలందరికీ మరియు పోలీస్ శాఖ వారికి ట్రస్టు తరపున అధ్యక్షులు వారాల దేవయ్య తోపాటు శ్రీ శిరిడి సాయిబాబా సేవా సంస్థ ట్రస్ట్.అధ్యక్షులు. వేములవాడ కమిటీ సభ్యులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

## గురు పౌర్ణమి సందర్భంగా పలు ఆలయాలను సందర్శించిన ప్రభుత్వ విప్...!





రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 21 (అక్షరం న్యూస్):

గురు పౌర్ణమిని పర్వదినాన్ని పునస్కారించుకొని ఆదివారం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని,శంకర మఠం లో స్వామి వారిని సుభాష్ నగర్ గల్లీ మైసమ్మ బోనాల ఉత్సవాల్లో.ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ప్రభుత్వ విప్ కు వేద పండితులు ఆశీర్వాచన%శీ% అందజేశారు..అనంతరం రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థాన సమీపంలో శ్రీ విశ్వ గురుసేన ట్రస్ట్ తెలంగాణ భారతదేశం వారు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు..ఆధ్యా త్మిక ప్రవచనాలతో ప్రజలను భక్తిమార్గంలో జగద్గురు ఆదిశంకరాచార్యులు నడిపించారని అన్నారు..ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థాన పరిసరాల్లో శ్రీ అది శంకరాచార్యుల వారి 108 అడుగుల విగ్రహం ప్రతిష్టాపన చేయడానికి సంకల్పించడం అభినందనీయమన్నారు.. గురు పౌర్ణమి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే ఆదికి సమస్యల గూర్చి వినతి పత్రం ఇచ్చిన డీఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి....!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 21 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ విప్, ఎం ఎల్ ఏ ఆది శ్రీనివాస్ ని డీఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కలిసి మన సమస్య గురించి వివరించి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ మన సమస్య గురించి రానున్న అసెంబ్లీ సమావేశాలలో మరియు జీరో అవర్ లో ముఖ్యమంత్రి కి విన్నవించి మన సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తన ద్వారా ముఖ్యమంత్రి కి లెటర్ రాస్తా అని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది..మన సమస్య గురించి వారికి స్పష్టంగా వివరించడం జరిగింది.... ఈ కార్యక్రమంలో ఎడ్ల కిషన్, అంబటి శంకర్, పులి రామ్ గోపాల్ గౌడ్, గుర్రం మల్లారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ప్రకాష్, పరశు రాం,పాల్గొనడం జరిగింది.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ...**



పెద్దపల్లి ప్రతినిధి జులై 22 అక్షరం న్యూస్

పెద్దపల్లి డివిజన్ పరిధిలోని కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఎవరు బయటకు రావద్దని పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ అన్నారు. ఆదివారం రోజున పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ, బసంనగర్ పెద్దపెల్లి ఎస్ఐలతో కలిసి సబితం (గౌరిగుండాల జలపాతం) ,పెద్దబొంకూర్ దస్తగిరి పల్లి కొత్తపల్లి లోని లోతట్టు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. నిరంతర వర్షపాతం కారణంగా జలపాతాన్ని సందర్శించకుండా వార్న్ఫ్లెక్సీలు మరియు బారికేడ్లుఏర్పాటు చేయడం జరిగిందని ఏసిపి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా హాయ్ ఆయన మాట్లాడుతూ అవసరమైతే తప్ప ఎవరు బయటకు రాకూడదని, చాపలు పట్టడానికి వెళ్లకూడదని, అదేవిధంగా తడిగా ఉన్న కరెంటు స్తంభాలని ముట్టుకోకూడదని, వాటర్ ఫాల్స్ సందర్శకులు ఎవరూ కూడా ఈ సమయంలో రాకూడదని అన్నారు. ఏదైనా ఆపద సంభవిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేకుంటే 100 కి కాల్ చేయాలని తెలియజేశారు.

# జీవ కారకాలే సృష్టి మూలాలు...

**జీవ కారకాలే పదార్థం, పదార్థమే యదార్థం, యాదర్థమైనదే ప్రకృతి...**

**విశ్వ జంపాల న్యాయవాది, విశ్వ సమాజం వ్యవస్థాపకులు...**



మహబూబాబాద్ /గార్ల /జులై 21/అక్షరం న్యూస్...

విశ్వంలో జీవం పుట్టుక, మనుగడకు గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం అత్యంత అవసరం. ఈ ఐదింటిని జీవ కారకాలు అని పిలుస్తారు. జీవ కారకాలే సృష్టి మూలాలు, జీవ కారకాల ద్వారా ఏర్పడిన ప్రాణులు, జీవ కారకాల ద్వారా వచ్చిన వాటిని ఆహారంగా స్వీకరిస్తూ కొంతకాలం జీవించి, అతర్వాత తిరిగి జీవ కారకాలైన గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశంలోనే కలిసిపోతాయి. జీవ కారకాలు సర్వంతర్యామి, జీవ కారకాలే పదార్థం, పదార్థమే యదార్థం, యదార్థమైనదే ప్రకృతి అని విశ్వ జంపాల పేర్కొన్నారు.మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో అక్షరం దినపత్రిక విలేకరితో మాట్లాడుతూ,జీవ కారకాల సమ్మిలితమే ప్రకృతి. జీవ కారకాల కలయికే మానవ దేహం. అన్ని ప్రాణుల కన్నా మనుష్యులు అత్యంత తెలివైన ప్రాణులు కావడంతో ప్రకృతిలోని అన్నింటిపై ఆధిపత్యం కలిగి పైచేయి సాధించారు అన్నారు.అదే క్రమంలో ప్రకృతి నియమాలను ఉల్లంఘించి మానవులు సృష్టిస్తున్న విధ్వంసానికి నిరంతరం భారీ మూల్యం చెల్లిస్తున్నారు. జీవ చక్రాన్ని అర్థం చేసుకుంటూ, ప్రకృతి నియమాలను పాటిస్తూ ప్రతి మనిషి మనిషిగా జీవించడానికి ప్రయత్నించాలి. జీవ కారకాలు మరియు వాటి ద్వారా లభించే వాటిని సరైన క్రమంలో సద్వినియోగం చేసుకుంటూ మానవీయ విలువలు పెంపొందించాలి అన్నారు. మానవీయ సంస్కృతిని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలి. జీవ కారకాల నుండి వచ్చిన మనిషితో సహా మరేవి శాశ్వతం కావు, జీవ కారకాలు మాత్రమే యదార్థమైనవి, శాశ్వతమైనవి. భూమి ఓర్పుతో ప్రేమను పంచుతుంది. గాలి నిరంతరం కదులుతూ చైతన్యాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తుంది. అగ్ని సాహసంతో మండుతూ వేడిని, వెలుగునిస్తుంది. ఆకాశం సమానతకు అద్దం పడుతుంది. నీరు స్వచ్ఛతను చాటుతుంది. ఒకప్పుడు మానవులు జీవ కారకాల ప్రకృతితో మమేకమవుతూ, వాటికి అనుగుణంగా తమ జీవన విధానాన్ని కొనసాగించారు అని తెలిపారు. నేటి నాగరిక మానవులు అనాగారికంగా వ్యవహరిస్తూ ప్రకృతిలోని వనరులను ధ్వంసం చేస్తూ విధ్వంస సంస్కృతికి వారసులుగా మారుతున్నారు. తొలి మానవులు ఆహారం లేదా అవసరాల కోసం ఇతర జాతి జీవులతో ఘర్షణ (విజాతి ఘర్షణ) పడేవారు. నేటి మానవులలో కొందరు అత్యాశతో కూడిన సంపద, ఆధిపత్యం, అధికారం కోసం సాటి మానవులతో విపరీతమైన ఘర్షణ (సజాతి ఘర్షణ) పడుతున్నారు. సాటి మనుష్యులపై బల ప్రయోగాన్ని, హింసను ప్రయోగిస్తున్నారు. అది పూర్తిగా అనాగరిక చర్య. ఈ ఘర్షణ ఇలాగే కొనసాగితే కాలక్రమేనా మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారిపోతుంది. ప్రకృతిలోని వనరులను ధ్వంసం చేస్తూ విధ్వంస సంస్కృతికి వారసులుగా మారుతున్నారన్నారు. మనపూర్వీకులు ప్రకృతిలో ఉండే గాలి, నీరు, నిప్పు, భూమి, ఆకాశం మొదలైన అంశాల పట్ల ఆసక్తిని కనబరుస్తూ, వాటిని పరిమితంగా వినియోగించుకుంటూ ప్రకృతితో మమేకం అవుతూ జీవించేవారని అన్నారు.మధ్య యుగాలలో ఏర్పడిన మత సంస్కృతి మనుషుల మధ్య విభజన రేఖను గీస్తూ మానవత్వాన్ని మంట కలుపుతుంది. మనిషిని మనిషిగా చూడలేని దౌర్భాగ్యమైన, అతి దారుణమైన సంస్కృతిని పెంచి పోషిస్తుంది, కులం, మతం ఆధారంగా మనుషులను పూర్తిగా వేరు చేయడమే గాక పరస్పరం శత్రువులుగా చిత్రీకరించింది. మతాలు తమ తమ సంస్కృతి, సంప్రదాయాల పేరుతో ప్రజల మధ్య మూర?త్వంతో మూర?త్వం కూడిన నమ్మకాలను, అంద విశ్వాసాలను బలంగా రూపొందించి అమలు చేస్తూ మానవులను అసమర్థ జీవన విధానంలోకి లోకి నెట్టి వేస్తున్నాయి. శాస్త్ర, సాంకేతిక రంగాలు జరిపిన అవిరాల కృషిని, విజ్ఞానాన్ని సైతం అమాంతం తొక్కి పడుతున్నాయి. ప్రజల మధ్య శాస్త్రీయ, స్నేహ భావజాలాన్ని పెంపొందించకుండా అడ్డుకుంటున్నాయి. మానవ మనుగడకి, సకల జీవరాశులకి అత్యంత అవసరమైన గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం మొదలైన ప్రకృతి పరమైన యదార్థ అంశాల పట్ల ప్రజలకు అపారమైన అవగాహన, ఆచరణ కలిగించాల్సిన సందర్భాన్ని తోసిపుచ్చి, అన్నింటికి కారణం దేవుడనే తప్పుడు నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. మానవులతో సహా సకల ప్రాణుల పుట్టుక, మనుగడ, మరణం తదితర అన్ని అంశాలు గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశంతోనే ముడిపడి ఉన్నాయన్న యదార్థ సంగతిని దాచి పెట్టి, కొంతమంది మనుషులను మహాపురుషులుగా చిత్రీకరించి వారి స్థానంలో విగ్రహాలను ప్రోత్సహించి మూఢ విశ్వాసాలను ప్రజల మనస్సుల్లో నింపారు అని అన్నారు. మనిషికి పంచేంద్రియాలు ఎంత ముఖ్యమో సకల జీవరాసులకు జీవ కారకాలు అంతే అవసరం. జీవ కారకాలు పదార్థ రూపంలో, భౌతిక రూపంలో కనబడుతూ వాస్తవికతను, యదార్థతను కలిగి ఉ న్నాయి. సకల జీవరాసులలో మనుషులు మాత్రమే దైవత్వం అనే భావనను ఏర్పరచుకొని తమ మనుగడ సాగిస్తున్నారు. మనుషులు మినహా మరే ఇతర జీవరాసులు దైవం అనే భావన లేకుండానే జీవిస్తున్నాయి. దైవం అనే చర్చ మానవ మానుగడలో అప్రధానమైనది. కొందరు మానవులు దైవం అనే భావనను కలిగి ఉండి వాస్తవిక జీవన విధానానికి దూరంగా ఉంటూన్నారు. అశాస్త్రీయతను శాస్త్రీయతగా ప్రజలచేత నమ్మిస్తూ, సకల జీవరాసులకు, సమస్త ప్రకృతికి వినాశనకారిగా మారుతున్నారు. ఆధిపత్య పాలకులు, వారి బంధు-మిత్రులు అభివృద్ధి పేరుతో విచ్చలవిడి వనరులు వినియోగంతో ప్రకృతిని విధ్వంసం చేస్తున్నారు. జీవ కారకాలను కలుషితం చేస్తున్నారు. మానవ జీవితాలను దుర్భరం చేస్తూ, సమాజ భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ప్రజలు ప్రకృతి ద్వారా చైతన్యం సొంతూ పాలకులపై వత్తిడి తెవాలి. విధ్వంసంతో కూడిన అనవసర వనరుల వినియోగాన్ని నిలువరించాలి. ప్రకృతి ఆధారిత మానవాభివృద్ధి ప్రణాళికలు రచించాలి. ప్రకృతే ప్రథమ గురువు. ప్రకృతి పాఠాలు నేర్వాలి. మానవీయ విలువలతో నవ సమాజ నిర్మాణానికి పూనుకోవాలి. అందుకోసం మానవ జీవన సరళిలో ప్రకృతి ఆధారిత మార్పులను ఆహ్వానించాలి అని ఆశాభావం వ్యక్తం చేశారు.జీవ కారకాల పట్ల సరైన అవగాహన, ఆచరణను కలిగి వున్నప్పుడే మానవ జీవితాలకు ఒక సార్థకత లభిస్తుంది. సమాజంలో నెలకొని ఉన్న మతపరమైన ఆధిపత్య, మూఢత్వ సంస్కృతి, సాంప్రదాయాలకు భిన్నంగా జీవ కారకాలు ప్రధాన భూమికగా నూతన సంస్కృతి, సాంప్రదాయాలను ఏర్పరుచుకొని, ఇప్పటి వరకు యదార్థ జీవన విధానం కోసం పాటుపడిన తత్వవేత్తలను, వారు ప్రవచించిన సిద్ధాంతాలను, సమూహాలను అలంబనగా చేసుకొని మానవీయ కోణంలో వాస్తవిక జీవన విధానంతో నవ సమాజ నిర్మాణానికి దారులు వెతుకుదాం అని తెలిపారు.

## కోట సమ్మయ్య గౌడ్ కు ఘన నివాళి



పెద్దపల్లి టౌన్ జూలై 21 అక్షరం న్యూస్

ఇటీవల మృతి చెందిన పెద్దపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కోట సమ్మయ్య గౌడ్ సంతాప సభలో పాల్గొని నివాళులు అర్పించిన కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సింగం సత్తయ్య గౌడ్ పెద్దపల్లి జిల్లా గోపా అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్ సీనియర్ జర్నలిస్ట్ కోల లక్ష్మన్ గౌడ్ గౌడ సంఘం నాయకులు బొబ్బిలి రాజమౌళి గౌడ్ గుర్రం సదానందం గౌడ్ కోట సురేందర్ గౌడ్ మెట్టు సమ్మయ్య గౌడ్ పిల్లి రమేష్ గౌడ్ తదితరులు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి







**భారత రాజ్యాంగం ఇతర దేశాలకు ఆదర్శం**

**ఎమ్మెల్యే విజయరమణ రావు**

పెద్దపల్లి ప్రతినిధి జులై 22 అక్షరం న్యూస్‌బీ

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆ రాజ్యాంగం వల్లనే భారత దేశంలో ప్రజాస్వామ్యం విజయవంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.ఆదివారం రోజున ఉదయం స్థానిక పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్కే గార్డెన్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన తదుపరి శిక్షణ తరగతులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.

**ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం సభ్యులు గౌరవ ఎమ్మెల్యేని శాలువాలతో ఘనంగా సన్మానించారు..**

ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఆల్ ఇండియా అందేద్కర్ యువజన సంఘం నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ఒక ఆశయం కోసం మంచి ఆలోచన విధానంతో ముందుకు పోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. 75 సంవత్సరాల భారత స్వాతంత్ర చరిత్రలో ఆనాడు స్వాతంత్రం వచ్చిన తరువాత అంబేద్కర్ గారు గొప్ప గొప్ప మేధావులతో కలిసి భారత రాజ్యాంగాన్ని రాయడం జరిగిందని అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఒక మతానికో, కులానికో కాకుండా ఈ దేశం నాది ఈ దేశ ప్రజలందరూ నా వాళ్ళు అని దృష్టిలో ఉంచుకొని ఈ దేశ ప్రజాస్వామ్యం గొప్పగా వర్ధిల్లాలని అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ఎంతోమంది ప్రధాన మంత్రులుగా, చాలా పార్టీలు అధికారంలోకి వచ్చాయి, ఎంతోమంది రాష్ట్రపతులు వచ్చారు అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రన్ని సాధించుకున్నాం అంటే అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం కూడా ఒక కారణం అని అలాగే ఇంజనీరింగ్, పీజీలు చదువుకోని ఉద్యోగల కోసం ఎదురుచూస్తున్న అట్టడుగు వర్గాల విద్యార్థుల కోసం ఆల్ ఇండియా యువజన సంఘం ద్వారా ఒక్క స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమన్ని ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు మీ సంఘం ద్వారా చేయూత కలిపించాలని కోరారు. కుల, మత, వర్గ, వర్ణ భేదాలు లేకుండా తాము ముందుకు వెళ్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి




పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ

పెద్దపల్లి ప్రతినిధి జులై 22 అక్షరం న్యూస్

పెద్దపల్లి డివిజన్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఎవరు బయటకు రావద్దని ఏసిపి జి కృష్ణ అన్నారు. ఆదివారం సిఐ ఆర్.కృష్ణ, బసంనగర్ పెద్దపల్లి ఎస్ఐలతో కలిసి సబ్బితం (గౌరిగుండాల జలపాతం) ,పెద్దబొంకూర్ దస్తగిరి పల్లి కొత్తపల్లి లోని లోతట్టు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. నిరంతర వర్షపాతం కారణంగా జలపాతాన్ని సందర్శించకుండా వార్న్‌ఫ్లెక్సీలు , బారికేడ్లుఏర్పాటు చేయడం జరిగిందని ఏసిపి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎసీపీ మాట్లాడుతూ అవసరమైతే తప్ప ఎవరు బయటకు రాకూడదని, చాపలు పట్టడానికి వెళ్లకూడదని, అదే విధంగా తడిగా ఉన్న కరెంటు స్తంభాలని ముట్టుకోకూడదని, వాటర్ ఫాల్స్ సందర్శకులు ఎవరు కూడా ఈ సమయంలో బయటికి రాకూడదని అన్నారు. ఏదైనా ఆపద సంభవిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదా 100 కి కాల్ చేయాలని ఎసీపీ తెలిపారు.

## ఓసీపీ-2 ప్రమాద మృతుని కుటుంబానికి పరామర్శ



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 21 అక్షరం న్యూస్ :

ఇటీవల ఓసీపీ-2 గని ప్రమాదంలో మృతి చెందిన ఉప్పు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ లు పరామర్శించారు. ముందుగా మృతుడు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు కుటుంబానికి తమ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, భార్య, పిల్లలు తమకు జరిగిన అన్యాయాన్ని వారికీ వివరించారు. కొత్తగా గెలిచిన యూనియన్ తన భర్తను వేధింపులకు గురిచేస్తున్నారని గడిచిన రెన్నెలలుగా బాధపడుతూ చెబుతుండేవాడని అతని భార్య వాపోయింది. తమ తండ్రి మృతికి అధికారుల వేధింపులు, రక్షణ చర్యలు చేపట్టకుండా పనులు చేయించడమే కారణమని ఆయన కుమారులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని వారు కోరగా బీఆరెస్ పార్టీలో పక్షాన అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. వారి వెంట బీఆరెస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్, బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్, రత్నాపూర్ మాజీ ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్, ఓసీపీ-2 ఫిట్ సెక్రటరీ వేముల రవిశంకర్, సీనియర్ నాయకులు దేవ శ్రీనివాస్, వేగోలపు మల్లయ్య, దుబ్బాక సత్యరెడ్డి, పుల్లెల కిరణ్, బుద్దె ఉదయ్, మట్ట రాజు తదితరులు ఉన్నారు.

## బహుజనుల హక్కుల రక్షణ కై ఉద్యమిద్దాం...!

**భీమ్ ఆర్మీ ఆవిర్భావ సభలో ..రాష్ట్ర అధ్యక్షుల వనం మహేందర్.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 21 (అక్షరం న్యూస్):

భీమ్ ఆర్మీ రాజన్న సిరిసిల్ల జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యములో భీమ్ ఆర్మీ 9 వ ఆవిర్భావ దినోత్సవంన్నీ ఘనంగ నిర్వహించారు దీనికి ముఖ్య అతిథిగా హాజరు అయిన తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ మాట్లడుతూ భీమ్ ఆర్మీ చీప్ చంద్ర శేఖర్ ఆజాద్ నాయకత్వాన తెలంగాణ రాష్ట్రములో దళిత బహుజన గిరిజన ,ముస్లిం మైనార్టీ హక్కుల రక్షణ కోసం ఉద్యమిద్దాం అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ... ఈ సందర్భంగా తను మాట్లడుతూ 2015 జులై 21 న .న్యాయ కళాశాలలో దళిత విద్యార్థుల పట్ల అగ్రవర్ణ కుల విద్యార్థులు అవలభిస్తున్న తీరును చూసి హా కుల వివక్షకు వ్యతిరేకంగా వారికి ఎదురొడ్డి పోరాడిన నటి న్యాయ విద్యార్థులు చంద్ర శేఖర్ ఆజాద్ ,వినయ్ రతన్ సింగ్,సతీష్ కుమార్ లు కలిసి నడు భీమ్ ఆర్మీ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు... నటి నుండి దళితల ఆత్మగౌరవన్నీ నిలబెట్టడం కోసం ,దళిత మైనార్టీలు హక్కుల రక్షణ కోసం నేటి వరకు ఉద్యమిస్తూ అనేక పోరాటాలకు పిలుపునిచ్చి,అనేక విజయాలు సాధించిన చరిత్ర భీమ్ ఆర్మీకి ఉందని అన్నారు.... స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అవుతున్నా దళిత బహుజన మైనార్టీలు సామాజిక, ఆర్థిక,రాజకీయా అణిచివేతకు గురివుతున్నారని దిని అంతటికీ రాజ్యాధికారం చేతిలో లేక పోవటమే కారణం అని..హా రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తే తప్ప ఈ అణిచివేతకు అరికట్టలేము అని,భీమ్ ఆర్మీ నిరంతరం ప్రజ పోరాటాలు చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను రాజ్యాధికారాన్ని అందించే దిశగా ఉద్యమిస్తోంది అని అన్నారు..భీమ్ ఆర్మీ ఉద్యమాల్లో విద్యార్థి యువకులు ,మేధావులు బడుగు బలహీనర్గాల వారంతా బాగాసమ్యూలు కవలిని పిలుపునిచ్చారు...అలాగే భీమ్ ఆర్మీ చీఫ్ చంద్ర శేఖర్ ఆజాద్, అలాగే వినయ్ రథన్ సింగ్ అదేశల మేరకు భీమ్ అర్మీ అనుబంధ పార్టీ అయిన ఆజాద్ సమాజ్ పార్టీ ( కన్షిరం) సభ్యత కార్యక్రమం నీ రాష్ట్ర లో మెదటి సరిగా సిరిసిల్ల జిల్లా కేంద్రం లో ప్రారంభించడం జరిగిందీ..రానున్న రోజుల్లో ఆజాద్ సమాజ్ పార్టీ అన్ని ఎన్నికలో పోటీ చేస్తుంది అని అన్నారు....విధి పోరాటాల నుండి నేడు పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికయిన చంద్ర శేఖర్ ఆజాద్ భారత రాజ్యాంగంన్నీ రక్షించే దిశగా బహుజనుల గొంతుకై బహుజనుల పక్షాన ప్రశ్నినీస్తాడని అన్నారు.. ఈ కార్యక్రమం లో భీమ్ ఆర్మీ నాయకులు మంకలి నవీన్,అక్కనపెల్లి శేఖర్, నిషాలు,రాంజీ, దినేష్, ప్రదీప్, అరుణ్, సాగర్,రాజు,మహిపాల్, ప్రకాశ్, తదితరుల పాల్గోన్నారు.

## గురుపూర్ణిమ సందర్భంగా ఎమరాల్డ్ ,గోల్డెన్ అవార్డులు పొందిన విశ్వ భారతి అధినేత




జ్యోతి నగర్ జులై 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గత 32 సంవత్సరాలుగా గోదావరీ ఖని, ఎన్టిపిసి రామగుండం పారిశ్రామిక ప్రాంతములో విశ్వ భారతి విద్యాసంస్థల ను స్థాపించి ఎందరో విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరుల గా తీర్చి దిద్దుతూ,ప్రతి ఏటా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను గురు పౌర్ణిమ సందర్భంగా చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ కు లిఎమరాల్డ్‌లి అచీవ్ మెంట్ అవార్డు, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ లిగోల్డెన్‌లి అచీవ్ మెంట్ అవార్డు లను ఇస్తున్నట్టు నేషనల్ సెన్స్ ఒలంపియాడ్ ఆర్గనైజేషన్ కన్వీనర్ అరుకాల రామచంద్రారెడ్డి అరుకుకాల, కో కన్వీనర్ ఎస్ ఎన్ రెడ్డి ట్రస్మ రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి ప్రకటించారు.తమ విద్యాసంస్థల అధినేతలకు ఎమరాల్డ్, గోల్డెన్ అచీవ్మెంట్ అవార్డు రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసినట్లు, చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్ తెలిపారు.

# ప్రజలకు అసౌకర్యం కలిగే విధంగా నాలాలపై అక్రమ కట్టడాలు ఎవరు కట్టవద్దు-నూకల వేణుగోపాల్ రెడ్డి



హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

మిర్యాలగూడ పట్టణంలో నాలాలపై అక్రమ కట్టడాల నిర్మాణం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు మరియు ఇతర వ్యర్థాలు సరిగా వెళ్లక, దిగువన ఉండే పేద ప్రజల ఇళ్లలోకి చేరిపోతున్నాయి. దీనివల్ల వారు తీవ్రమైన అనారోగ్యాలకు గురవడమే కాకుండా ఆర్థికంగా కూడా నష్టపోతున్నారు.

ఈ అక్రమ కట్టడాల వల్ల నాలలపై నిర్మించిన కుటుంబాలు కూడా ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే, ఈ అక్రమ కట్టడాలను ఎవరూ ప్రోత్సహించకుండా, పట్టణంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి. రాజకీయాలకతీతంగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలి.ముఖ్యంగా, ఈ వర్షాకాలంలో వర్షపు నీరు మరియు వ్యర్థాలు నిలువ ఉండటం వల్ల మలేరియా, డెంగు వంటి అనేక రకాల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. అందుకే, ముందుగానే జాగ్రత్తగా అక్రమ కట్టడాలను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులకు మరియు సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నాము అని వేణుగోపాల్ రెడ్డి అన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారు ఈరోజు గురు పౌర్ణమి సందర్భంగా మిర్యాలగూడలోని ప్రముఖ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి యొక్క మహత్తు గురించి, గురువు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. గురువు మార్గదర్శకుడు, జ్ఞానానికి మార్గం చూపే వాడు అని చెప్పారు.ఈ ప్రత్యేక పూజల్లో భాగంగా, లక్ష్మారెడ్డి గారు సాయిబాబా విగ్రహానికి అభిషేకం చేసి, ఆరతి సమర్పించారు. పూజలో పాల్గొన్న అనేక మంది భక్తులతో కలిసి ఆయన పూజారుల ఆశీస్సులు స్వీకరించారు. సాయిబాబా మందిరం వద్ద ప్రత్యేక అలంకారాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారు.గురువు పట్ల అభిమానంతో, ఆయన ఆశీస్సులు పొందడానికి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గురు పౌర్ణమి వేడుకలు భక్తి భావనతో, ఆధ్యాత్మికతతో నిండుగా సాగాయి. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి గారు భక్తుల అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు బాంధవుడు సిఎం రేవంత్ రెడ్డి



హామీల అమలు కాంగ్రెస్ తోనే సాధ్యం మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి

హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )రైతు బాంధవుడు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు అమలు చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణపురం మండలం చిమిర్యాల మాజీ సర్పంచ్,సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు దోనూరు జైపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రాహుల్ గాంధీ సమక్షంలో ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చి రైతు ప్రభుత్వమని నిరూపించుకున్నారని,గ్రామాల్లో రైతులు పండగలు చేసుకుంటున్నారని అన్నారు.31 వేల కోట్లతో 2 రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తుంది అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వంలో భాగస్వాములైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు... కన్నుల పండుగగా రథోత్సవం



హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

గురు పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటలకు హారతితో ప్రారంభించి శ్రీ నాగ సాయి, దత్తాత్రేయుడి విగ్రహాలకు పంచామృత అభిషేకములు జరిపారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సామూహికంగా భజనలు చేసి పల్లకి ఉత్సవంలో పాల్గొన్నారు . మధ్యాహ్న హారతి అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గుండా శ్రీనివాస్.. ఉపాధ్యక్షులు ప్రతాప్ కార్యదర్శులు నరేందర్, మట్టయ్య సోమన్న జగన్నాథ రావు జానకి రాముడు.. శ్రీనివాస బాబు రవి నాగన్న...విక్రం... వెంకన్న.. విజయ్ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.. సాయంత్రం పట్టణంలో తడక మల్ల చౌరస్తా నుంచి రాజీవ్ కూడలి మీదుగా సాగర్ రోడ్డు గాంధీ విగ్రహం వరకు శ్రీ సాయినాధునికి రథోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. మేళ తాళాలు డప్పు వాయిద్యాలు కోలాటాల నడుమ... రథోత్సవం కన్నుల పండుగ సాగింది

# ఎస్ ఎల్ బి సి సొరంగంను నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి-జూలకంటి రంగారెడ్డి



**సిపిఎం ఆధ్వర్యంలో మహాధర్నా**

హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం ప్రాజెక్ట్ ఎస్ఎల్బిసి(%యావీ=ా ూాదీజ% )కి అంకురార్పణ జరిగి 19 సంవత్సరాలు గడిచినా ఇప్పటికి ఆ ప్రాజెక్ట్ ద్వారా ఆ ప్రాంత ప్రజల తాగు, సాగు నీటి కష్టాలు తీరలేదు. సొరంగ మార్గం ప్రాజెక్ట్ పనులు నత్త నడకన సాగుతు ఇప్పటికి ప్రారంబానికి నోచుకోలేదు. పాలకుల నిర్లక్ష్యం,నిధుల లేమితో ఎస్ ఎల్ బి సి పనులపై నీలి నీడలు కమ్ముకున్నాయి.

నల్లగొండ జిల్లా,పాలమూరు జిల్లాలలోని చందం పేట, అచ్చంపేట, మండలాల పరిధిలో ఉన్న ఎస్ ఎల్ బీసి టన్నెల్ 1,టన్నెల్ 2,నక్కలగండి ప్రాజెక్ట్ పనులు పంథొమ్మిది ఏళ్లుగా నిధుల లేమితో నత్త నడకన సాగుతున్నాయి.ఎస్ ఎల్ బి సి కి అనుసంధానంగా ఉన్న పెద్దఅడిశర్లపల్లి మండలంలోని పుట్టంగండి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ పథకం)ఎస్ ఎల్ బీసీ నల్లగొండ జిల్లాలోని కరువు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు నీరు, తాగునీరు అందించే లక్ష్యంతో కృష్ణానదిపై ఈ ప్రాజెక్ట్ నిర్మించబడుతుంది.సాగర్ ఎడమ కాలువ పరిధిలోకి రాని ఎనిమిది లక్షల ఎకరాలకు

సాగునీరు,610 ఫ్లొరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యంగా అప్పటి రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆవశ్యకతకు అంకురార్పణ జరిగింది.నల్లగొండ జిల్లాలోని గ్రామాలకు సాగునీటికి, తాగునీటికి కృష్ణానది మాత్రమే ఆధారంగా ఉంది. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రాని నల్లగొండ, ఖమ్మం జిల్లాలోని సుమారు 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి 1970, 1973లలో లోనే శ్రీశైలం ఎడమ గట్టు కాలువకు నీరు అందించాలని నివేదిక ఇవ్వడం జరిగింది. కానీ అప్పట్లో నీటి కేటాయింపులు జరగలేదు.దీంతో అప్పటి ప్రభుత్వం

1979 లిఫ్ట్ స్కీమును ప్రతిపాదించింది. నాగార్జునసాగర్ జలాశయం వెనుక తట్టు నుంచి నీటిని ఎత్తిపోయడానికి ఒక పథకం సర్వేకు, ఒక 1981 లో కోసం జీఓ 342 ద్వారా మరొక ఉత్తర్వును జారీ చేసింది. నల్లగొండ జిల్లాలోని సుమారు 3 లక్షల ఎకరాల ఎగువ భూములకు సాగునీరు, దారి పొడవున గ్రామాలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా నిర్మించే శ్రీశైలం ఎడమ కాలువ పథకం కోసం 1979 ఆగస్టు 7న జీవో 315 ద్వారా హై లెవెల్ కాలువ సర్వేకు, 1981 ఆగస్టు 1న జీవో 342 ద్వారా సమగ్ర సర్వే ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. నాగార్జున సాగర్ జలాశయం నుండి పుట్టంగండి పంప్ హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసి అక్కంపల్లి జలాశయానికి చేర్చడంకోసం 46 కి మీ పొడవు కలిగిన గ్రావిటీ కాలువ తవ్వకానికి 1983 సెప్టెంబరు 1న ప్రభుత్వం జీవో 368 ద్వారా రు.1640.50 లక్షలకు అనుమతి లభించి అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు చేతులమీదుగా ప్రారంభించబడింది.

అనేక కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. దాంతో, జల సాధన సమితి ఆధ్వర్యంలో నీటికోసం జిల్లావ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరిగాయి. 1996లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుండి 500లకు పైగా రైతులు, సామాన్య ప్రజలు నామినేషన్లు వేసి నీటి సమస్యను దేశం దష్టికి తీసుకుపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే ప్రాజెక్టు నిర్మాణానికి అంగీకరించింది. నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధులు నర్రా రాఘవ రెడ్డి, బద్దు చౌహాన్, నంద్యాల నరసింహారెడ్డి, ఉజ్జిని నారాయణరావు, గుత్తా సుఖేందర్ రెడ్డి తదితరుల సహకారంతో శ్యాంప్రసాద్ రెడ్డి, పెంటారెడ్డి లాంటి తెలంగాణ ఇంజనీర్ల రూపకల్పనలో 100 మీటర్ల ఎత్తులో ఒకటే లిఫ్ట్ తో, నాగార్జున సాగర్ జలాశయం వెనుక భాగం నుండి 510 మీటర్ల వాటర్ లెవెల్ వద్ద నుంచే నీటిని ఎత్తిపోసే విధంగా ప్రాజెక్టును రూపకల్పన జరిగి, 2001లో లిఫ్ట్ స్కీము పనులు ప్రారంభమయ్యాయి. 2004లో పుట్టంగండి వద్ద పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో ఒక్కొక్క పంపు 600 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయగల సామర్థ్యంతో 18 మెగావాట్ల 4 పంపులను నిర్మించడంతో నీటిని లిఫ్ట్ చేయడం ప్రారంభమయ్యింది. నల్లగొండ జిల్లా రాజకీయ నాయకుడు కీ.శే. ఎలిమినేటి మాధవ రెడ్డి పేరుమీదుగా ఈ ప్రాజెక్టు ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుగా పేరు మార్చడం జరిగింది.

ఎస్ ఎల్ బీసీ సొరంగ మార్గం పూర్తయితే ప్రాజెక్ట్ సామర్థ్యం

ఎత్తిపోసే మొత్తం నీటి పరిమాణం 30 టిఎంసిలు కాగా, ఒక్కొక్క పంపు డిశ్చార్జ్ సామర్థ్యం 600 క్యూసెక్కులతో 18 మెవా సామర్థ్యం కలిగిన 4 పంపులు ఉన్నాయి.పుట్టం గండి నుండి గురుత్వాకర్షణ శక్తి ద్వారా(గ్రావిటీ ద్వారా మోటార్లు అవసరం లేకుండా )1.5 టిఎంసిఎఫ్ నిల్వ సామర్థ్యంతోవున్న అక్కంపల్లి రిజర్వాయర్ కి నీటిని పంపించి, అక్కడినుండి హైదరాబాద్ వంటి ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేస్తారు. నల్లగొండ జిల్లాలో 15 మండలాల్లోని 1,09,250 హెక్టార్లకు (2.70 లక్షల ఎకరాలు) సాగునీరు, ప్రాజెక్టు దారి పొడవున 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరును అందిస్తుంది.అదే విధంగా ఎస్ ఎల్ బి సి టన్నెల్ పూర్తతే నల్గొండ లోని ఉదయ సముద్రం ద్వారా మరో లక్ష పదివేల ఎకరాలకు సాగు నీటిని అందించనున్నారు.2006, సెప్టెంబరు 26న ఈ ప్రాజెక్టు జాతికి అంకితం చేయబడింది.అప్పటి నుండి రెండు సార్లు ప్రాజెక్ట్ ను రీ డిజైన్ చేసి ఎస్టిమేషన్ భారీగా పెంచారు.ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టులోని టన్నెల్ 1 పనులను 2022 ఏడాదిలో పూర్తిచేయాల్సి ఉండగా నిధుల లేమి,కాంట్రాక్టర్ ల అలసత్వం,పాలకుల నిర్లక్ష్యంతో పనులు నత్త నడకన సాగుతున్నాయి.ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరిపి నిధులు కేటాయించి ప్రాజెక్ట్ పూర్తిచేయలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు..

# చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారంలో ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు




బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి

హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం 8వ వార్డులో రైతు రుణమాఫీ సంబరాలను చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గార్ల ఫ్లెక్సీలోని చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ లో భాగంగా ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, మాట ఇస్తే తప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతులు,పేద ప్రజలలు, అన్నీ వర్గాల ప్రజల అభివృద్ధి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు,వార్డ్ అధ్యక్షులు పాశం శ్రీనివాస్ ,లందగిరి యాదయ్య,మండల నాయకులు లందగిరి భీమయ్య,ఉదరి వెంకటేష్ మహాజన్, ఆకుల యాదిరెడ్డి,దేశట్ల బిక్షం,రైతులు ఆకుల నర్సింహా రెడ్డి, గోపన బోయిన అంజయ్య,నూనె నారాయణ,పెద్దమేతరీ నరసింహ,కడుపు భాషయ్య,రాసాల ఐలయ్య, గోపన బోయిన నరసింహ,ఎర్ర వీరయ్య,దంతిక లింగస్వామి,బద్రి బాలరాజు,ఎర్ర శంకర్, గుండెబోయిన మహేష్,ఎర్ర స్వామి, పాశం లింగ స్వామి,ఎర్ర శ్రవణ్,బుర్రి లింగస్వామి, గోపనబోయిన పర్వతలు,ఎస్ కే కాశీమ్,ఎర్ర శ్రీధర్,ఎర్ర చింటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభు కాళికామాత 12వ స" ఆషాడ మాసం బోనాల పండుగ



హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

నకిరేకల్ పట్టణం లోని సంతోష్ నగర్ లోని స్వయంభుగా వెలసిన శ్రీ కాళికా మాత దేవస్థానం నందు ఆషాడ మాస బోనాల పండుగను అంగరం గ వైభవంగా జరుపుతున్నారు ఈ కార్యక్రమం కు తొలి బోనము పోరెడ్ల శివ ఇంటి నుండి బయలుదేరి ఇంటింటా చేసిన బోనాలతో కలిసి కోలాటము నృత్యాలు చేసుకుంటూ అమ్మవారికి సమర్పించుకోవడం జరిగినది గురు పౌర్ణమి సందర్భంగా నకరికల్ పట్టణంలోని సాయిబాబా టెంపుల్ లో జరిగిన పూజా కార్యక్రమాలను ఘనంగా జరిపి అన్నదాన చేశారుఈ కార్యక్రమానికి నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ దైద రవీందర్ బోళ్ల వెంకట్ రెడ్డి మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి వేమవరపు నరసింహ ఎల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వేమవరపు ప్రవీణ్ కంప సాగర శ్రీను పోతుల రాజేష్ పోతుల రాకేష్ రాజు మరియు పట్టణంలోని ప్రముఖులు దేవస్థాన కమిటీ భారీ సంఖ్యలో జనాలు హాజరై విజయవంతం చేశారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటూ తెలంగాణాలో నిరుద్యోగం పెరిగిందని బిజెపి మాట్లాడటం హాస్యాస్పదం





-ప్రభుత్వ సంస్థలను బిజెపి అమ్ముకోవడం దుర్మార్గం

ఎమ్మెల్యేల కొనుగోలు సంస్కృతి మంచిది కాదు

కెసిఆర్ చేసిన తప్పులు రేవంత్ రెడ్డి చేస్తే అదే దుస్థితి రాక తప్పదు


జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి


సిపిఐ మండల నిర్మాణ మహాసభలో నెల్లికంటి సత్యం

హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి అప్పగిస్తూ లక్షలాదిమంది ఉద్యోగులను నిరుద్యోగులుగా మార్చిన బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో సిపిఐ మండల నిర్మాణ మహాసభ జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పోరేట్ రంగానికి వత్తాసు పలుకుతూ లక్షలాదిమంది కుటుంబాలను రోడ్డుపాలు చేశారని ఎద్దేవా చేశారు. కానీ ఆ విషయాన్ని విస్మరించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలో నిరుద్యోగం పెరిగిందని, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని మాట్లాడడం ఆయన వివేకానికే వదిలిపెడుతున్నామన్నారు. గత 10 సంవత్సరాలు పరిపాలించిన కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి కేవలం కాళేశ్వరం ప్రాజెక్టును చూపెట్టి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెట్టి అభాసు పాలయ్యాడని, అలాంటి తప్పులే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి చేయకుండా రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు సంస్కృతి మంచిది కాదని, పశువుల సంత మాదిరిగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం భవిష్యత్ తరాలకు మంచిది కాదని, ప్రజాస్వామ్యానికి ఇది గొడ్డలి పెట్టు అని హితవు పలికారు. మహిళా బిల్లు అమలుకు కృషి చేయడంతో పాటు కుల గణన రిజర్వేషన్ చేపట్టాలన్నారు. నల్గొండ జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నారని వారు పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నల్గొండ జిల్లాలో ఎస్ ఎల్ బి సి టన్నెల్, చర్లగూడెం రిజర్వాయర్ లిఫ్ట్ లను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో పేదలకు ఉపయోగపడే అంశాలపై చర్చలు జరపడంతో పాటు ఇండ్ల స్థలాల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు పెన్షన్ల పెంపు వంటి హామీలను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ సయీద్, ఏఐటీయూసీ నాయకురాలు బంటు రాజేశ్వరి, దాసర్ల దుర్గమ్మ, ఎర్రబోతు పద్మ, ఎస్.కె షమీం, రేణుక, రహిమ, సుజాత, రామలింగం, యాదగిరి, భిక్షం, వల్లంపట్ల శ్యామ్ తదితరులు ఉన్నారు.

# బన్సీలాల్ పేట్ శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ఆషాఢ మాస బోనాల జాతర సందర్భంగా ప్రత్యేక అలంకరణ







హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

సికింద్రాబాద్ సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట్ డివిజన్ పురాతనమైన మెట్ల బావి పక్కన సాక్షాత్తు వెలసిన మహిమగల దేవత శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగానే అమ్మవారికి తెల్లవారుజామున పంచమృతాల అభిషేకం, కుంకుమార్చనతో అమ్మవారిని మేలుకొలిపారు. మహిళా మండలి పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు, బ్యాండ్ భార్యతో పోతరాజుల విన్యాసాలతో సమర్పించారు. ఈసారి ప్రత్యేకంగా అమ్మవారి ఆలయ అలంకరణ ఎల్ఈడి స్క్రీన్లతో అమ్మవారి ప్రభా కాంతులను విరజెల్లే విధంగా అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ ఆవరణంలో ఈసారి అమ్మవారి ప్రతిమను ఒడిబియ్యం పోయడానికి వచ్చిన మహిళా మణులకు అందుబాటులో ఉంచడం ఘమనార్ధం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన విశ్వకర్మ మను మయ కులవృత్తుల మహా ధర్నా



హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

ఈరోజు విశ్వకర్మ మనుమయ చేతి కులవృత్తుల ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద మహా ధర్నా రాష్ట్ర మనుమయ సంఘ అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ మహా ధర్నాకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి మనుమయ కులస్తులందరూ భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ ధర్నాలో చేతి వృత్తుల గురించి ముఖ్యంగా కమ్మరం, వడ్రంగి కులవృత్తుల మీద ఆధారపడి బతుకుతున్న విశ్వబ్రాహ్మణులు ఎందరో, వాళ్ల బాధల గురించి వాళ్ల బతుకు గురించి ఇప్పటివరకు తెలంగాణలో ఏ ప్రభుత్వం వచ్చినా పట్టించుకున్న పాపానపోలేదు. అందుకే ఈ మహా ధర్నా నిర్వహించి విశ్వకర్మల బతుకుల గురించి ప్రభుత్వానికి తెలిసి వచ్చే విధంగా మీడియా ద్వారా, రాజకీయ నాయకుల ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేంద్ర గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో ప్రథమ భాగంగా విశ్వకర్మలే ముందున్నారు. అలాంటి విశ్వకర్మలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరం అని అన్నారు. ఈ యొక్క విశ్వకర్మల బాధలను నా ద్వారా కూడా ప్రభుత్వానికి తెలియజేస్తానని తెలిపారు. అలాగే గతంలో గ్రామపంచాయతీ అనుమతి తోటి సామిల్లులు నిర్వహిస్తున్న యాజ మాన్యానికి సామిల్ లైసెన్సును ఇప్పిచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమా నికి నల్గొండ జిల్లా మునుగోడు మండలం నుండి గుంటూరు వెంకటాచారి, పులి పలుపుల అంజ య్య చారి, యాదాద్రి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం నుండి అందోజు వెంకటాచారి, వల్లపోజు గణేష్ చారి, కొత్తోజు భీష్మ చారి, అందోజు చందు చారి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిసిపల్ అధికారులు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి



హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల కోరుట్ల పట్టణంలోని మోమిన్ పుర,డైమండ్ హొటల్, చార్ భాయ్ బీడీ కారా?న, ఐ బి రోడ్డు టీచర్ క్లబ్ రోడ్ ముందు మురికి నీరు నిలవడంతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. సిజినల్ రోగాలు ప్రభలకుండా చూడాలి. ఈ విషయమై యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజషన్ అధ్యక్షులు మెహమ్మద్ ముజహిదు మాట్లాడు తూ దాదాపు కోరుట్ల పట్టణంలోని అన్ని వార్డు లలో ఇలాగే పరిస్థితి ఉందని వీటివల్ల దోమల బెడద ఎక్కువ కావడంతో విష జ్వరాలు వస్తున్నాయని, ప్లేట్లెట్లు తగ్గడం, వైరల్ ఫీవరస్ తో ప్రజలు సతమతమవుతున్నారని గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ప్రజలకు తెలపకపోవడం బాధాకరమని,ఈ వర్షాలకు ప్రజలు రాకపోకలు సాగించడానికి నానా తంటాలు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికి పరిస్థితి ఇలా ఉంటే రాబోయే రోజుల్లో వర్షాకాలంలో పరిస్థితి ఎలా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..మున్సిపాలిటీ కార్మికులకు డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త చెదారం కాలువలో పేరుకే పోవడంతో శుభ్రం చేయడానికి లేనివిదంగా చిన్నపాటి వర్షానికి కొట్టుకుపోయి కాలనీల్లో రోడ్లపై చేరి దుర్వాసనాలు వెదచల్లుతున్నాయి కారణం అధికారుల నిర్లక్ష్యంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ఈ పరిశుభ్రతపై శ్రద్ధ చూయించి తగిన చర్యలు తీసుకోవాలని, వార్డులలో అందించిన వర్షపు నీరు డ్రైన్లలో కలపాలని ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు అని మొహమ్మద్ ముజాహిద్ అన్నారు.

## ఆలయంలో హరి కథ కాలక్షేపం



హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు, భజన కార్యక్రమం నిర్వహించి, వావిలాల నాగరాణి

భాగవతారిని చే హరి కథ కాలక్షేపం నిర్వహించారు. అనంతరం అల్పాహారం అందజేసారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు



హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయంలో గురు పౌర్ణమి (వ్యాస పౌర్ణమి) సందర్భంగా పూజలు,హారతి పల్లకి సేవ,సత్యనారాయణ వ్రతం నిర్వహించారు.అనంతరంకీర్తిశేషులు వీరభత్తిని రాయబోసు కుమారులు లక్ష్మీనారాయణ,ప్రసాద్, గోపాల్,కోడళ్ళు జమున, సహస్ర ,అన్నపూర్ణ,మనమలు సాయికిరణ్ ,ప్రీతం, రోహిత్, సాహిత్, సాయి కృష్ణ మనుమరాలు జ్యోతి కుటుంబ సభ్యులు దాదాపు300 మందికి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ బాధ్యులు గుండేటి రమేష్,ఎల్లం శ్రీనివాస్,ఏనుగు ఆదిరెడ్డి,నారకట్ల మహిపాల్, అగంతం మోహన్, భక్తులు పాల్గొన్నారు.

## దాశరధి కృష్ణమాచార్యులు అక్షర యోధుడు: దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

తెలంగాణ సాహితీయోధుడు దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతిని పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులుకొండా సురేఖ నివాళులర్పించారు. దాశరథి కృష్ణమాచార్యులు తెలంగాణ సాహితీరంగంలో అక్షర యోధుడని మంత్రి సురేఖ కీర్తించారు. పదునైన అక్షరాలను ఆయుధాలుగా మలిచి అణచివేతకు వ్యతిరేకంగా దాశరథి పూరించిన శంఖారావం తర్వాతి కాలంలో తెలంగాణ సాధన దిశగా యావత్ తెలంగాణను ప్రేరేపించిందని మంత్రి సురేఖ అన్నారు. స్వేచ్ఛ, స్వరాజ్యం కోసం దాశరథి కృష్ణమాచార్యులు అహరహం అంతలా పరితపించారని మంత్రి అన్నారు.

దాశరథి స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ కోసం ఉద్యమించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నారని అన్నారు. సామాజిక సమస్యలపై అనునిత్యం పోరాటం సాగించిన దాశరథి తరతరాలకు ఆదర్శప్రాయుడని మంత్రి సురేఖ తెలిపారు. దారశరథి ఆశయాల మేరకు కరువు కాటకాలు, అనాథలు, అన్నార్థులు లేని తెలంగాణ సాధనకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తున్నదని మంత్రి సురేఖ తెలిపారు. ఈ యేడు దాశరథి సాహితీ పురస్కారానికి ఎంపికైన మట్టికవి జూకంటి జగన్నాథంకు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వ కృషి: అంతటి వెంకటేష్ గౌడ్..



హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చిట్యాల మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు అంతటి వెంకటేష్ గౌడ్ అన్నారు. చిట్యాల మండలం పేరేపల్లి గ్రామంలో ఆదివారం రైతులకు లక్ష రూపాయల రుణాలను మాఫీ చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్లెక్సికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ఆయన ఆన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని రంగాలలో అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జినుకుంట్ల నాగరాజు, బూరుగు సత్తయ్య, అంతటి నర్సింహ్మా, అంతటి తిరుమలయ్య, అంతటి లక్ష్మీనర్సింహ్మా, బూరుగు శివ, బోడిగె లింగస్వామి, నజీర్, రూపని ఇద్దయ్య, రూపని యాదయ్య, వరికుప్పల నరేందర్, ఆర్రూరీ లింగస్వామి, సిలివేరు వెంకటేష్ పాల్గొన్నారు. %×

## చెంగిచెర్ల శాంతివనం పార్కులో సిపిఆర్ పై అవగాహన..




హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

రాచకొండ రన్నర్స్ ఆధ్వరంలో చెంగిచెర్ల శాంతివనం పార్కులో యశోద హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో సిపిఆర్ గురించి వాకర్స్ కు వివరించారు.ఈ సందర్భంగా రాచకొండ రన్నర్స్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో చాలామందిలో హార్ట్ స్ట్రోక్ రావడం జరుగుతుంది. హార్ట్ హటాక్ వచ్చి ఒక వ్యక్తి పడిపోతే వారిని ఎలా రక్షించాలి వారికి సిపిఆర్ చేసి వారిని ఏ విధంగా రక్షించాలి అని అవగాహన కల్పించారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రజాసేవలు చేస్తున్నటువంటి రాచకొండ రన్నర్స్ ప్రభాకర్ సార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ సమితి అధ్యక్షులు కట్ట శేఖర్, సతీష్,మల్లేష్,సాంబయ్య,రఫీ శ్రావణ్,శీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే లకు పాలాభిషేకం

### ఖాజాపూర్ లో రుణమాఫీ పాలాభిషేకం





హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి, మెదక్ ఎమ్మెల్యే మరియు హనుమంతరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆదివారం కాజాపూర్లో సీఎం రుణమాఫీ ఏకకాలంలో లక్ష రూపాయలు చేసినందుకు పాలాభిషేకం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఏకకాలంలో 2 లక్షల రూపాయలను ఆగస్టు 15 కంటే ముందే జులై నెలలోనే చేశారని మాట్లాడారు. కానీ ఒక లక్ష వరకు మాత్రమే మాఫీ చేసిన సంగతి రైతులందరికీ తెలిసిందే కదా ! గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు మాకు చేస్తానని ఐదు సంవత్సరాలు పూర్తయిన అందరికీ మార్పు చేయలేదని కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు.

రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని టిఆర్ఎస్ లోని ఒక పెద్ద నాయకుడు వాగ్దానం చేశారు కదా మరి ఇప్పుడు ఆయన రాజీనామా చేస్తారా అని ఖాజాపూర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. కానీ రెండు లక్షల రూపాయలు పూర్తిగా ఏ కండిషన్ లేకుండా మాఫీ చేసి. 13 హామీలను పూర్తిచేస్తే పూర్తిచేస్తే అప్పుడు రాజీనామా చేస్తానని హరీష్ రావు ప్రకటించిన విషయం తెలిసిందే కదా ! రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు రుణమాఫీ కోసం చేసింది. జూలై 31 లోగా లక్ష యాభై వేల రూపాయలు మాఫీ చేస్తామనియు, ఆగస్టు నెలలో మూడో విడత రెండు లక్షల రూపాయలు మొత్తం మాకు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం రైతులందరికీ తెలిసిందే కదా. ! ఈ కార్యక్రమంలో మహమ్మద్ అక్బర్ దిగుల్ల బిక్షపతి నాగేంద్ర రెడ్డి కమ్మరి ప్రభాకర్ రూపుల నరసింహులు పకీరయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ ఎస్సీ సెల్ నాయకుడు పవన్ ముత్యాల స్వామి కర్రే స్వామి మన్నె పోచయ్య ముచ్చర్ల సంజీవులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమంలో మాట్లాడారు.

# చిత్రోదయం

## ప్రభాస్‌తో అను రాఘవపూడి జత

**ఫౌజీని తెరకెకకించే యత్నాలు**



హైదరాబాద్, జూలై 21 (అక్షరం న్యూస్ )

టాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీగా ఉన్న హీరో అంటే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అని చెప్పక తప్పదు. ఏడాదికి రెండు సినిమాలను విడుదల చేస్తున్నాడు ఈ స్టార్ హీరో. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో సలార్ 2తో పాటు కల్కి పార్ట్, రాజా సాబ్, స్పిరిట్ చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాలు షూటింగ్ కంప్లీట్ చేయడానికి కనీసం ఇంకో సంవత్సరం అయిన పడుతుంది. అయితే ఈ సినిమాలతో పాటు ప్రభాస్ మరో టాలీవుడ్ దర్శకుడికి ఒకే చెప్పిన విషయం తెలిసిందే, పడి పడి లేచే మనసు, సీతారామం, అందాల రాక్షసి చిత్రాల ఫేమ్ హను రాఘవపూడితో 'ఫౌజీ' అనే మూవీ ఒకే చేశాడు ప్రభాస్. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా.. ఈ సినిమా అక్టోబర్ చివరి వారంలో లేదా, నవంబర్‌లో షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు తెలుస్తుంది. యానిమల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ కాంబోలో వస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమాను మొదట 2024 చివరిలో షూటింగ్ ప్రారభించనున్నట్లు చిత్ర దర్శకుడు ప్రకటించాడు. అయితే 'స్పిరిట్' ప్రీ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం పడుతుందని తెలుస్తుంది. దీంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండడంతో ఆ స్థానంలో ఫౌజీ' సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాకు 'ఫౌజీ' అనే టైటిల్ అనుకుంటునట్టు తెలుస్తున్నది. ఫౌజీ అంటే సైనికుడు అని అర్థం. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారట. అందుకే ఈ టైటిల్ బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో దర్శకుడు అను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. ఇందులో కథానాయికగా మృణాళ్‌‌ఠాకూర్ ఖరారైనట్టు వార్తలు వస్తున్నాయి. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు.

## రాజ్‌తరుణ్ కొత్త సినిమా పురుషోత్తముడు




హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

ఒక వైపు లావణ్య వివాదం నడుస్తుంటే.. మరోవైపు తన సినిమాలను టాలీవుడ్ యువ నటుడు రాజ్ తరుణ్‌చకచకా పూర్తి చేస్తున్నాడు. ఇప్పటికే భలే ఉన్నాడే సినిమాతో బిజీగా ఉన్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పురుషోత్తముడు'. ఈ సినిమాకు రామ్ భీమన దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఒక గ్రామం కోసం.. అందులో ఉన్న ప్రజల కోసం డబ్బున్న ఒక కుర్రాడు.. తన అంతస్తును, హోదాను పక్కనపెట్టి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. చూస్తుంటే మహేశ్ బాబు శ్రీమంతుడు వైబ్‌లు వస్తున్న కొత్తగా ఉంది. ఇక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా టీజర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో హాసిని సుధీర్ కథానాయికగా నటిస్తుండగా.. మురళీశర్మ, కౌసల్య, ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పీజీ విందా, సంగీతం: గోపీ సుందర్, రచన-దర్శకత్వం: రామ్ భీమన.

## నితిన్ రాబిన్ హుడ్‌లో రాజేంద్రప్రసాద్




హైదరాబాద్, జూలై 21 (అక్షరం న్యూస్ )

టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. లేడీ బాస్ శ్రీలీల స్టైలిష్ అవతార్‌లో హ్యాండ్ బ్యాగ్ వేసుకుని విమానంలో నుంచి దిగుతున్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో నటకిరిటీ రాజేందప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా నటకిరీటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయన లుక్ షేర్ చేశారు. ఇందులో ఏజెంట్ జాన్ స్నోగా కనిపించబోతున్నట్టు తెలియజేస్తూ రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచె÷-లలెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచె÷-లలెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ గ్లింప్స్ వీడియోలో నితిన్ చెప్పే డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో నితిన్ దొంగగా సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా వెన్నెల కిశోర్ కీ రోల్‌లో నటిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మి?స్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# నాని, శ్రీకాంత్ ఓదెల కాంబో

**హీరోయిన్ జాన్వీ కపూర్ అంటూ వార్తలు**



హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

'దసరా' సినిమా కాంబోలో మరో సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి మరో సినిమా చేయబోతున్నారు. ఇందులో కథానాయికగా జాన్వీ కపూర్‌ని ఎంచుకొన్నట్టు వార్తలొస్తున్నాయి. చిత్రబృందం అధికారికంగా ఈ విషయంపై ఇంకా స్పందించకపోయినా జాన్వీ ఎంట్రీ దాదాపు ఖాయమేనని తెలుస్తోంది. జాన్వీకి మంచి క్రేజ్ ఉంది. తెలుగులో రెండు భారీ చిత్రాల్లో అవకాశం అందుకుంది. అయితే ఇప్పటికీ ఏదీ ప్రేక్షకుల ముందుకు రాలేదు.ప్రస్తుతం 'దేవర' షూటింగ్ తుది దశలో ఉంది. రామ్ చరణ్-బుచ్చిబాబు కాంబోలో రూపుదిద్దుకొంటున్న సినిమాలోనూ ఆమె కథానాయిక. 'పుష్ప 2'లో ఐటెమ్ సాంగ్ కోసం జాన్వీ పేరు తెరపైకి వచ్చింది. అయితే ఇప్పుడు నాని అభిమానులు మరో చర్చ లేవనెత్తారు. నాని పక్కన జాన్వీ ఏమిటన్నది నేచురల్‌స్టార్ ఫ్యాన్స్ ప్రశ్న. 'నాని అన్నా.. నీకు జాన్వీ సెట్ కాదు..' అంటూ కొంతమంది ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా సలమాలు ఇస్తున్నారు. జాన్వీ అక్కలా ఉంటుందని కొంతమంది సెటైర్లు విసురుతున్నారు. 'దసరాలో కీర్తి సురేష్‌తో నీ జోడీ బాగుంది కదా, తననే తీసుకోండి' అంటున్నారు. 'హాయ్ నాన్న'లో మృణాల్ విషయంలో తప్పు చేశాడన్నది నాని అభిమానుల వాదన. ఆ సినిమాలో మృణాల్‌తో నాని కెమిస్ట్రీ మిస్ మ్యాచ్ అయ్యిందని, నాని పక్కన మృణాల్ వయసు ముదిరిన పిల్లలా కనిపించిందన్న కామెంట్లు వినిపించాయి. జాన్వీ విషయంలోనూ అదే జరుగుతుందన్నది అభిమానులు బెంగపడుతున్నారు. మరి నాని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.





## డార్లింగ్ కోసం ప్రియదర్శి పాట్లు

హైదరాబాద్, జూలై 21 ( (అక్షరం న్యూస్ )

ఓవైపు హాస్య నటుడిగా సినీప్రియుల్ని నవ్విస్తూనే.. 'మల్లేశం', 'బలగం' వంటి విజయవంతమైన సినిమాలతో హీరోగానూ సత్తా చాటారు ప్రియదర్శి. ఇప్పుడాయన.. నభా నటేశ్‌కు జోడీగా నటించిన చిత్రమే డార్లింగ్. అశ్విన్ రామ్ తెరకెక్కించిన ఈ సినిమా విడుదలకు ముందే పాటలు, టీజర్, ట్రైలర్లతో అందరి దృష్టినీ ఆకర్షించింది. రాఘవ (ప్రియదర్శి) ఓ ట్రావెల్ ఏజెన్సీలో ఏజెంట్. అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకుని.. ఆమెతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలన్నది తన చిరకాల కోరిక. ఈ క్రమంలో తండ్రి (మురళీధర్ గౌడ్) చూసిన సైకాలజిస్ట్ నందిని (అనన్య నాగళ్ల)తో కలిసి ఏడడుగులు వేయడానికి సిద్ధపడతాడు. కానీ, ఆమె ఆఖరి నిమిషంలో ప్రేమించిన వాడితో వెళ్లిపోవడంతో.. ఆ పెళ్లి పీటలపైనే ఆగిపోతుంది. దీంతో జీవితంపై విరక్తి చెందిన రాఘవ ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధపడతాడు. సరిగ్గా అప్పుడే ఆనంది (నభా నటేష్) అతని జీవితంలోకి ప్రవేశిస్తుంది. ఆమె పరిచయమైన కొద్ది గంటల్లోనే రాఘవ ప్రపోజ్ చేయడం.. ఆ వెంటనే పెళ్లి చేసుకోవడం చకచకా జరిగిపోతాయి. కాకపోతే తొలి రాత్రి రోజే ఆనంది చేతిలో చావు దెబ్బలు తింటాడు రాఘవ. దానికి ఆమె మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్‌తో బాధ పడుతుండటమే కారణం. మరి దీనివల్ల రాఘవ ఎన్ని తిప్పలు పడ్డాడు. ఆనందిలో ఉన్న ఐదు పర్సనాలిటీస్ ఏంటి? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి. మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ నేపథ్యంలో ఇప్పటి వరకు వచ్చిన సినిమాల్లో ఆ పాయింట్‌ను సీరియస్‌గా చూపిస్తే.. దీంట్లో మాత్రం దాన్ని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం చేశారు. భార్యతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలని కలలు కనే కుర్రాడి జీవితంలోకి అపరిచితురాల్లాంటి అమ్మాయి భార్యగా వస్తే ఏమైందనేది క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. ఆరంభంలో కథను తాను అనుకున్నట్లుగా పూర్తిగా వినోదభరితంగా చూపించడంలో పైచేయి సాధించినా.. ద్వితీయార్ధానికి వచ్చేసరికి కథను భావోద్వేగభరితంగా నడిపించాలో.. వినోదాత్మకంగా చూపించాలో అర్థం కాక దర్శకుడు తడబడినట్లు అనిపిస్తుంది. దీనికి తోడు కథానాయిక పాత్రలోని సంఘర్షణను ప్రభావవంతం గా తెరపైకి తీసుకురాలేకపోవడం.. ఆమెకున్న సమస్యను పోగొట్టడానికి హీరో చేసే ప్రయత్నాలు సిల్లీగా మరీ సినిమాటిక్‌గా ఉండటం చిత్ర ఫలితాన్ని దెబ్బతీశాయి. ఈ సినిమా రాఘవ కోణం నుంచి వినోదాత్మకంగా ప్రారంభమైనా చివరికి అది కొనసాగలేదు. రాఘవ పాత్రలో ప్రియదర్శి చక్కగా ఒదిగిపోయారు. తనదైన కామెడీ టైమింగ్‌తో ఆద్యంతం నవ్వించే ప్రయత్నం చేశారు. దీంట్లో నభా నటేష్ ఐదు భిన్నమైన కోణాలున్న పాత్రలో కనిపించింది. ఆ పాత్రల్లోని వేరియేషన్స్‌ను తనదైన నటనతో చక్కగా చూపించింది. ఆమెకు.. దర్శికి మధ్య వచ్చే ఫన్నీ సీన్స్ బాగానే వర్కవుటయ్యాయి. కానీ, తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ అంతగా కుదర్లేదనిపిస్తురది. అనన్య నాగళ్ల, మురళీధర్ గౌడ్ తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉంటాయి. సుహాస్, బ్రహ్మానందం, నిహారిక కొణిదెల తదితరులు అతిథి పాత్రల్లో తళుక్కుమన్నారు.

## మధ్యతరగతి ప్రజల జీవితమే ..పేకమేడలు

నటుడు రాకేష్ వర్రే ఒక పక్క నటుడిగా సినిమాలు చేస్తూ, ఇంకో పక్క కొత్త టాలెంట్ ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కొత్తవాళ్ళకి అవకాశాలు ఇస్తున్నాడు. రాకేష్ వర్రే ఇంతకు ముందు 'ఎవ్వరికీ చెప్పొద్దు' సినిమాతో కథానాయకుడిగా విజయం సాధించాడు. తరువాత క్రేజీ యాంట్స్ అనే ఒక ప్రొడక్షన్ సంస్థని ప్రారంభించి నిర్మాతగా కూడా విజయం సాధించాడు. ఇప్పుడు మళ్ళీ నిర్మాతగా 'పేకమేడలు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాలో తమిళ నటుడు వినోద్ కిషన్ కథానాయకుడిగా నటిస్తే అనూష క్రిష్ణ అతనికి జంటగా నటించింది. నీలగిరి మామిళ్ల దర్శకత్వం వహించారు. లక్ష్మణ్ (వినోద్ కిషన్) ఇంజనీరింగ్ చదివాడు, పెళ్లయింది, బాబు కూడా వున్నాడు, కానీ భాద్యతలు లేకుండా ఎప్పుడూ మొబైల్‌లో పేకాడుతూ కాలం గడిపేస్తూ ఉంటాడు. పాపం భార్య కష్టపడి సంపాదించి ఇంటిలో దాచుకున్న డబ్బులు వెతికి మరీ తీసుకొని ఖర్చు పెట్టేస్తాడు. చేతిలో ఒక్క రూపాయి కూడా లేకుండానే, పెద్ద రియల్ ఎస్టేట్ డీల్ చేసేవాడిలా పోజులు ఇచ్చి ఒక్కసారిగా లక్షలు సంపాదించాలని అనుకుంటూ ఉంటాడు. ఆ కోవలోనే శ్వేత (రితికా శ్రీనివాస్) పరిచయం అవుతుంది, పరిచయం ఇంకాస్తా దూరం కూడా పోతుంది. ఇల్లు గడవడం కోసం భార్య వరలక్ష్మి (అనూష క్రిష్ణ) ఒక పోలీసాఫీసర్ ఇంట్లో పని చెయ్యడమే కాకుండా, కర్రీ పాయింట్ లాంటిది పెట్టి కష్టపడి డబ్బు సంపాదించాలి, కొడుకుని బాగా చదివించాలి అని అనుకుంటుంది. భార్య, బిడ్డ వారి గురించి ఆలోచన, భాద్యత లేని లక్ష్మణ్ తానొక పెద్ద వ్యాపారవేత్త అని చెపుతూ శ్వేత వెనకాల తిరుగుతూ ఉంటాడు. ఇంతలో అనుకోని సంఘటన ఒకటి జరుగుతుంది, లక్ష్మణ్ బండారం బయట పడుతుంది. శ్వేతకి, లక్ష్మణ్ కి మధ్య వున్న సంబంధం వరలక్ష్మి కి ఎలా తెలిసింది? తెలిసి ఆమె ఏమి చేసింది? శ్వేతకి లక్ష్మణ్ వ్యాపారవేత్త కాదన్న విషయం ఎలా బయటపడింది. భార్య భర్తల మధ్య చివరకి ఏం జరిగింది? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'పేకమేడలు' సినిమా చూడాల్సిందే.



## కొత్త కమలాపురంలో ఎర్ర మారెమ్మ తల్లికి బోనాలు





**ఖమ్మం/తల్లాడ జూలై 21 (అక్షరంన్యూస్):** కారేపల్లి మండలం పరిధిలోని కొత్త కమలాపురం గ్రామంలో గల ఎర్ర మారెమ్మ తల్లికి గ్రామస్తులు బోనాలు సమర్పించారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం గ్రామంలోనే మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అచ్యుతానంద శర్మ సారధ్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, గ్రామస్తులు వడ్డే అనంతరామయ్య , తాత సతీష్, విశ్వేశ్వరరావు, గమిడీ నరసింహారావు ,వడ్డే రంగారావు ,గుత్త నరసయ్య ,రామకృష్ణ ,రోశయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ఎక్స్పో పోస్టర్లు ఆవిష్కరించిన తల్లాడ ఎస్సై కొండలరావు..



**ఖమ్మం/తల్లాడ జూలై 21 (అక్షరంన్యూస్):** హైదరాబాదులో ఎల్బీనగర్ కన్వెన్షన్ హాల్ లో జులై 26,27,28 నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పో కు తల్లాడ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ పోస్టర్లను తల్లాడ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై కొండలరావు , జిల్లా అధ్యక్షులు వేములూరు నాగరాజు, చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఫోటో ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగపడుతుందని అని అన్నారు ఫోటోగ్రాఫర్ల మారుతున్న కాలానికి గుణంగా నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఫోటోగ్రాఫర్లను ,అవకాశాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్.. మండల అధ్యక్షుడు ప్రశాంత్ (చెర్రీ)ప్రధాన కార్యదర్శి శీలం కరుణాకర్ రెడ్డి సభ్యులు, గురిజాల నారాయణరావు, ఓంకార్, చిట్టెం రామారావు, గోపిశెట్టి నరేష్, గుమ్మా రామకృష్ణ,ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## జక్కంపూడి కృష్ణమూర్తిని పరామర్శించిన తుమ్మల తుమ్మల యుగంధర్



**ఖమ్మం/తల్లాడ జూలై 21 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల యుగంధర్, పరామర్శించారు. ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుమారులు జక్కంపూడి కిషోర్ జక్కంపూడి రాంబాబు సామినేని రామ్ అప్పారావు ఉన్నారు.

## తక్కువ నీటి మట్టం ఉన్న ప్రాంతాల్లో ఇంటింటి సర్వే నిర్వహించండి

**- వరద సహాయక చర్యల్లో భాగంగా వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించిన డిఎం.హెచ్.ఓ :భాస్కర్**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.21/ అక్షరం న్యూస్:** తక్కువ నీటి మట్టం ఉన్న ప్రాంతాల్లో ఇంటింటి సర్వే నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ఎల్.భాస్కర్ సూచించారు. జిల్లాలో భారీ వర్షాలు మరియు వరదలతో వ్యాధులు ప్రభల కుండా అదుపు చేసేందుకు వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా డిఎం.హెచ్.ఓ మాట్లాడుతూ జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ,అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ జూమ్ మీటింగ్ లో డాక్టర్ బాలాజీ నాయక్ ప్రోగ్రాం అధికారి మరియు వైద్యాధికారులందరూ పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతలు

**- మంత్రి పొంగులేటి ని సన్మానించిన రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ :కొత్వాల**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.21/అక్షరం న్యూస్:** రైతు రుణమాఫీ అమలు చేస్తున్నందుకు మంత్రి పొంగులేటి ని హైదరాబాద్ లోని మినిస్టర్ క్వాటర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల కృతజ్ఞతలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం శాసనసభ్యులు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ లను కలిసి జిల్లా సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తోట దేవీప్రసన్న, నాగేంద్ర త్రివేది, చీకటి కార్తీక్, చింతలపూడి శేఖర్, లతో పాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, జడ్పీటిసి బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు తుమ్మల శివారెడ్డి, వై. వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, చింతా నాగరాజు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, భావ్ సింగ్, బాదర్ల జోషి, ధర్మసోత్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ మేలు కోసం బోనాలు పండగ సంతోషకరం..

**- వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్..**



**ఖమ్మం/ వైరా జూలై 21 (అక్షరంన్యూస్):** ప్రజలందరూ మేలు కోసం బోనాలు పండగ నిర్వహించడం సంతోషకరమని వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో నాలుగవ వార్డుల ఆదివారం అంగరంగ వైభవంగా బోనాలు జాతరకు వారు హాజరైయ్యారు. ద్వారకా నగర్ శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాలలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని, ఈ బోనాలు అందరికీ ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శీల వెంకట నర్సిరెడ్డి, పొదిల హరినాథ్, కట్ల రంగారావు, బోళ్ళ గంగారావు, కొప్పురావూరి శభరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బీసీ సెల్ అధ్యక్షులు చప్పుడు వెంకటేశ్వరరావు, మూడుమంతల గంగరాజు, వాడపల్లి రామారావు, ధర్నా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, పదిమల పుష్పలత, తోటకూర గోపి, కట్ల సంతోష్, తుళ్లూరు శరత్, ధరావత్ శంకర్ నాయక్, షేక్ ఘన్ను, తేజావత్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.





# కొత్తగూడెం మున్సిపాలిటీ గతం కంటే ఎక్కువ "సేవ్"గా ఉంది

**- కొత్తగూడెం మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసాం ....ఇంకా సమయం ఉంది చేస్తాం**
**- ఎన్సీబీ నగర్ మునిగిన సమయంలో బోరును ఏడ్చిన కౌన్సిలర్...అప్పుడు వీళ్ళు ఎక్కడున్నాడు**
**- టెండర్లు పిలిచే ముందు పత్రికల్లో ప్రకటన ఇచ్చాం: కలెక్టర్ ఆదేశాల మేరకు టెండర్లు**
**- మేము పాలకులం కాదు...మమ్మల్ని ఎన్నుకున్న ప్రజలకు సేవకులం**
**- కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధిలో మొదటి స్థానం వచ్చింది...అవార్డులు సాధించాం**
**- దొంగలే .... దొంగ అనడం సమంజసం కాదు, ప్రజా క్షేత్రంలో పోటీ చేసి గెలిచి చూపెట్టండి**
**- ఎమ్మెల్యే కూనంనేని గెలిచిన అనతి కాలంలోనే కొత్తగూడెం అభివృద్ధికి 500కోట్ల పై చిలుక నిధులు రాబట్టారు....**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.21/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్ల ఐక్యత వల్లే కొత్తగూడెం మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్రంలోనే నెం వన్ గా ఉంచాం... అప్పటి పురపాలక శాఖ మంత్రి నుంచి అవార్డు కుడా దక్కిందని, అలాటి మున్సిపల్ కౌన్సిల్ పై కొంత మంది సోషల్ మీడియాలో అవాకులు చెవాకులు పేలుస్తున్నారని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కొత్తగూడెం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో 20 మంది కౌన్సిలర్లతో కలిసి చైర్ పర్సన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ ని గతం కంటే మరింత ఎక్కువగా అభివృద్ధి చేశామని, ఇది గౌరవ కౌన్సిలర్ల శ్రమ అని ,కొత్తగూడెం మున్సిపాలిటీ లో గతంలో చెత్త సేకరణ కు మూడు ట్రాక్టర్లు ఉండేవని ,ఇప్పుడు ప్రతి వార్డుకు ఒక స్వచ్ఛ ఆటో మరియు ఎన్నో వాహనాలు మున్సిపాలిటీకి సమకూర్చడం జరిగిందని ,ప్రజా క్షేత్రంలో గెలవలేని ,కళ్ళు ఉండి చూడలేని కొంత మంది పనిగట్టుకుని కౌన్సిల్ పై అక్రమాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ,తప్పుడు ప్రచారం చేస్తే కౌన్సిల్ మొత్తం కలిసి వీరిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాక్షేత్రంలో గెలవలేని వ్యక్తులు ప్రజాక్షేత్రంలో గెలిచిన వ్యక్తులను విమర్శిస్తే సహించేది లేదని ,కొత్తగూడెం మున్సిపాలిటీలో గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో సుమారు 214 కోట్లతో ప్రజా మౌలిక వసతులు, ప్రజా అవసరాలను మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, ప్రస్తుత శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సహకారంతో అభివృద్ధి జరిగితే అది అభివృద్ధి కాదా! అని కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రశ్నించారు. గూడు, నీడలేని పేదలకు ఇంటి స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేపిస్తే కండ్లు ఉండి కూడా చూడలేని కబోదుల్లాగా విరు విమర్శలు చేస్తున్నారని, సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ అని ప్రజలను ,అధికారులను తప్పు దోవ పట్టిస్తున్నారని ,కొత్తగూడెం మున్సిపాలిటీ గతం కంటే... ఎక్కువ "సేవ్" గా ఉందని , మున్సిపల్ కౌన్సిల్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నామని, విమర్శలు చేస్తున్న వ్యక్తులంతా రాజకీయ నిరుద్యోగులేనని, ప్రజా క్షేత్రంలో గెలవలేక విమర్శలు చేస్తూ కాలం గడుపుతున్నారని, స్థానిక శాసనసభ్యులు ఎన్నికైన ఆరు నెలల్లోనే 124 కోట్లతో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు, 450 కోట్లతో రింగ్ రోడ్డు, బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం అభివృద్ధి కాదా అని అన్నారు. సొంత ప్రయోజనాల కోసం ఒక వ్యక్తిని ,ఒక వ్యవస్థను విమర్శిస్తే సూర్యుడు మీద ఉమ్మేస్తే అది వారి మీదనే పడుతుందని వారు అన్నారు. వీటిలో అవినీతి జరిగితే ఏ వ్యక్తి తప్పు చేశారో ఆ వ్యక్తిపై విమర్శ చేయండి అంతేతప్ప 36 మంది కౌన్సిల్ సభ్యులను విమర్శిస్తే కౌన్సిల్ తగిన గుణపాఠం చెప్తుందని ఆమె హెచ్చరించారు. మీకు ప్రజా ప్రతినిధులు కావాలని ఆకాంక్ష ఉంటే ప్రజాక్షేత్రంలో గెలవండి .ప్రజా సమస్యలపై పోరాడుదాం రండి అంతేతప్ప రాజకీయ నిరుద్యోగతతో ప్రజాక్షేత్రంలో గెలిచిన ప్రజాప్రతినిధుల్ని విమర్శిస్తే ఎవరేంటో ప్రజలకు తెలపాల్సి వస్తుందని ఆమె సోషల్ మీడియా ద్వారా విమర్శలు చేస్తున్న వారిని ఘాటుగా హెచ్చరించారు. ఎన్సిబి నగర్ నీట మునిగి నప్పుడు స్థానిక కౌన్సిలర్ బోరున ఏడ్చారు. అప్పుడు మీరంతా ఎక్కడికెల్లారు అంటూ ప్రశ్నించారు. టెండర్లు పిలిచే ముందు పేపర్ల కు ప్రకటనలు చేయడం జరిగిందని , మేమంతా తీర్మానం చేస్తే మాత్రం ఆఖరికి ఉత్తర్వులు ఇచ్చేది జిల్లా కలెక్టర్ మాత్రమే నని ,అది మా ఆధీనంలో ఉండదని ,ఏది తెలవని వారిలా మొత్తం కౌన్సిల్ ని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం పట్టణ 20కి పైగా మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# బెదిరింపులకు పాల్పడుతున్న ఐదుగురు నకిలీ విలేకరుల అరెస్టు

**- నకిలీల వల్ల నిజాయితీ విలేకరులుగా పనిచేసే వారికి చెడ్డపేరు వస్తుంది 1వ పట్టణ సి.ఐ: కరుణాకర్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.21/ అక్షరం న్యూస్:** నకిలీల వల్ల నిజాయితీగా పనిచేసే విలేకరులకు చెడ్డపేరు వస్తుందని 1వ పట్టణ సి.ఐ కరుణాకర్ పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణంలో కొంతమంది వ్యక్తులు విలేకరులమని చెబుతూ ఒక ముఠాగా ఏర్పడి సామాన్య ప్రజలను డబ్బుల కోసం వేధిస్తున్నారని అన్నారు. కొత్తగూడెం సన్యాసిబస్తి లో దాసరి సాంబశివరావు కు దూరపు బంధువు అయిన దాసరి పూర్ణ అను ఒక ఆడ మనిషిని అక్రమ సంబంధం పెట్టుకున్నదనే అనుమానంతో తన భర్త కొట్టి చంపినాడని, అట్టి విషయంలో వారి కుటుంబ సభ్యులను అక్రమ సంబంధం నెపంతో హతమార్చడాని పేపర్ ప్రచురిస్తామని బెదిరించి వారి దగ్గర ఎలాగైనా డబ్బులు తీసుకోవాలని ఐదుగురు వ్యక్తులు ఆ కుటుంబ సభ్యులపై బెదిరింపులకు పాలపడ్డారని వన్ టౌన్ సీఐ కరుణాకర్ వెల్లడించారు. మృతురాలి కుమారుడైన కార్తిక్ కు శ్రీనివాస్ అను వ్యక్తి ఫోన్ చేసి రిపోర్టర్ అని చెప్పి మీ తల్లి అక్రమ సంబంధాలు పెట్టుకున్నదని, అందుకే మీ నాన్న మీ తల్లిని చంపాడని, పేపర్లో ఆ విషయాన్ని రాయకుండా ఉండాలంటే మాకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని బెదిరించాడని, ఆ తరువాత మళ్ళీ ఫోన్ చేసి మా మనుషులు మీ ఇంటికి వచ్చి మిగిలిన విషయాలు మాట్లాడుతారు అని చెప్పి ఫోన్ పెట్టేసినాడు.అదే రోజు రాత్రి సుమారు 9 గంటలకు దాసరి కార్తీక్ ఇంటి దగ్గరకు శ్రీనివాస్ మరియు దాసరి సాంబశివరావు మరియు మరో ముగ్గురు వ్యక్తులు అయిన రమేష్, రాజేష్, గణేష్ లు వెళ్లి పత్రికా విలేకరులమని చెప్పి బెదిరించి డబ్బుల కోసం బెదిరించారని విచారణలో తేలిందన్నారు. కానీ అతను డబ్బులు ఇవ్వకపోవడం వల్ల వారు తిరిగి వెళ్లిపోయారని, అనంతరం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అయిదుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని వివరించారు. ఎవరైనా విలేకరులమని చెప్పి ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఎక్కడివో మొక్కలు తెచ్చి తప్పును కప్పిపుచ్చుకుంటున్న తల్లాడ అధికారులు..






**- తల్లాడ నర్సరీలో మొక్కలు కరువు..**

**- తీరు మారని మండల అధికారులు..**

**ఖమ్మం/ తల్లాడ జూలై 21 (అక్షరంన్యూస్):** తెలంగాణ ప్రభుత్వం వన మహోత్సవంలో భాగంగా ఇంటింటికి మొక్కలు నాటాలని ఆదేశాలు జారీ చేశారు. తల్లాడలో అధికారుల తీరు ఏమాత్రం అందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. తల్లాడ నర్సరీని పట్టించుకున్న, సందర్శించిన దాఖలాలు కనిపించడం లేదు. తల్లాడ మేజర్ పంచాయతీ నర్సరీ అధ్వానంగా తయారయింది. జూన్ లో మొక్కలతో కళకళ డాల్సిన నర్సరీ మొక్కలు లేక మోడులతో వెలవెల పోతుంది. జులైలో వనం మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే సమయం ఆసన్నమైనప్పటికీ అధికారులు మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎక్కడివో మొక్కలు తీసుకొచ్చి తల్లాడ నర్సరీలో పెట్టే ప్రయత్నం చేశారు. నర్సరీలో నాటకుండా ట్రాక్టర్ ద్వారా ఎక్కడిదో తీసుకొచ్చి నర్సరీలు పెట్టి అధికారులు తమ తప్పును కప్పిపుచ్చుకుంటున్నారు. ఇప్పటివరకు మండల కేంద్రమైన తల్లాడలోనే మొక్కలు నాటే పరిస్థితి లేదు. అసలు నర్సరీని అధికారులు పట్టించుకున్న పాపాన పోవటం లేదు. వర్షపు నీరు వస్తే చుట్టుపక్కల





నీరు చేరి దుర్గంధం వెదజల్లుతుంది. నర్సరీలో పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. వన మహోత్సవంలో భాగంగా ఇటీవల సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి తల్లాడ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆ మొక్కలు కూడా తల్లాడ నర్సరీ నుండి కాకుండా ఎక్కడివో అప్పటికప్పుడు తీసుకొచ్చి వేసినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నర్సరీలో ఎండ, కోతులు రక్షణకు షెడ్డు చుట్టూ క్లాత్ ఏర్పాటు చేయాల్సి ఉండగా అవి అసంపూర్తిగా వదిలేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించారు. అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతులమీదుగా సత్తుపల్లిలో వనమహోత్సవాన్ని నిర్వహించారు. జిల్లాలో మంత్రుల పర్యవేక్షణలో ఊరూరా మొక్కలు నాటించాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మంత్రులు సత్తుపల్లి నియోజకవర్గంలో నాటినప్పటికీ ఆ నియోజకవర్గంలో ఉన్న తల్లాడ మండలంలో మొక్కలు నాటడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు తీరు మార్చుకోవాలని, లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తామని ఈ ప్రాంతవాసులు తెలియజేస్తున్నారు.

# ఘనంగా భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు









**- ఆలయాల్లో పోటెత్తిన భక్తులు**
**- మహా అన్నదాన కార్యక్రమాలు**

**ఖమ్మం/ వైరా జూలై 21 (అక్షరంన్యూస్):** వైరా పట్టణంలోని సాయి నగర్ లో ఉన్న సాయిబాబా మందిరం శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం గండగల పాడు గ్రామం శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల్లో ( చిన్న షిరిడి ) ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి కాగడ హారతి విశేష పంచామృత సహిత పండ్లరసాలు వివిధ నదీ జలాలతో స్వామివారికి అభిషేకాలు అలంకారము అర్చనలు శ్రీ షిరిడి సాయి నాథ హెూమము పల్లకి సేవ (చావిడి ఉత్సవం) 12 గంటలకు మధ్యాహ్న హారతి నిర్వహించారు. సాయిబాబా మందిరంలో ఉత్సవ విగ్రహమునకు వచ్చిన భక్తులచే పాలాభిషేకం నిర్వహించారు. బాబా వారికి లడ్డు వేలం పాట నిర్వహించారు.మందిరంలో అర్చకులు శ్రీ తాటి కొండాల ఆదిత్య అనంతరామ శర్మ శ్రీ ఆశిష్ పాండే వచ్చిన భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించి గురు పౌర్ణమి విశిష్టతను వివరించారు వేద వ్యాసమహర్షి జన్మదినం గుర్తుగా పూర్ణమి అంటారని సృష్టికి ఆధారమైన వేదాలను నాలుగు భాగాలుగా సులభతరం చేసి అందించినందుకు వేద మహర్షి వేద వ్యాసుడు అని పిలవబడతారని తెలిపారు. వ్యాస మహర్షి శ్రీ మహాభారతం భాగవతం అష్టాదశ(18) పురాణాలు రచించారని ముఖ్యంగా హిందువులందరూ గ్రహించవలసింది వ్యాసమహర్షి సప్త చిరంజీవులు ఒకరిని విరి అవతారానికి మరణం లేదని వ్యాస పూర్ణమి పర్వదినాన జగద్గురువులు చాతుర్మాస్య వ్రతం ప్రారంభం వేద వ్యాసుని పూజతోనే ప్రారంభిస్తారని తెలిపారు. ఇప్పటికీ ఎప్పటికీ సృష్టిలో జీవించి ఉండే శ్రీ వ్యాసమహర్షిని గురు పూర్ణమి రోజున అందరూ స్మరించాలని పూజించాలని వీరిని ఆరాధించాలని అంతేకానీ మన ధర్మానికి సంబంధం లేని గురువులుగా భావించకూడదని ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరు పిల్లలకు తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా సోమవారం ఆషాడ బహుళ పాడ్యమి రోజున బాబా వారికి 108 కలిశాలతో అభిషేకాలు నిర్వహిస్తామని తదనంతరం మహా పూర్ణాహుతి కలశోద్వాసన మాల దీక్ష విసర్జన పండితుల ఆశీర్వచనం ఉంటాయని తెలిపారు. అనంతరం విచ్చేసిన భక్తులకు మహా అన్నదానకార్యక్రమం నిర్వహించారు దేవాలయాల్లో జరిగే అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో అన్న ప్రసాదం స్వీకరించారు. అన్నదాన కార్యక్రమాన్ని మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు ప్రారంభించారు. మందిరంలోజరిగిన లడ్డు వేలం పాటలో దిలాసాగరం నరేష్ మౌనిక దంపతులు పాల్గొని రూ 12.116 లకు అందుకున్నారు ఈ కార్యక్రమంలో మందిర కోశాధికారి లగడపాటి బోస్ ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి మాదినేని దుర్గాప్రసాద్ మిద్దె సుబ్బారావు చిట్యాల పుల్లయ్య రంగా సింహాద్రి గజ్జల కృష్ణమూర్తి మిట్టపల్లి నరసింహారావు నూకల అన్నపూర్ణ గుంటి పద్మ రాయల రోజా రంగా ఝాన్సీమాల ధారణ దీక్ష మాతలు తదితరులు పాల్గొన్నారు.

# మువ్వా విజయ్ బాబుకు అభినందనలు





**ఖమ్మం/తల్లాడ జూలై 21 (అక్షరంన్యూస్):** తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టు చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబును ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు అభినందించారు. హైదరాబాదులో జరిగిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో పాల్గొనడానికి కామేపల్లి మండలం నుండి దాదాపు వందమందికి పైగా పార్టీ నాయకులు కార్యకర్తలు వాహనాలలో వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు మాట్లాడుతూ డిసిసిబి చైర్మన్ గా బ్యాంకు అభివృద్ధికి ఎంతో సేవలు చేశారని, గత సార్వత్రిక ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారని, ఏ పార్టీ లో వున్నా క్రమశిక్షణ గల కార్యకర్త లా పని చేసేవారని, కొనియాడారు. మువ్వా విజయబాబు కు చైర్మన్ పదవి రావడానికి సహకరించి, బాధ్యతలు అప్పగించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతే మహమ్మద్, పులిగండ్ల మాధవరావు, తోటకూరి శివయ్య,కొమ్మి నేపల్లి మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, చల్లా రామకృష్ణ బండి ఉపేందర్, బద్దల శేఖర్, బండి లక్ష్మీ నర్సు, జలగం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో తల్లాడ బస్టాండ్..



**- స్కూటర్ స్టాండ్, తాగునీరు సౌకర్యం లేక ఇబ్బందులు..**
**- అసంపూర్తిగా మరుగుదొడ్ల నిర్వహణ..**




**ఖమ్మం/తల్లాడ జూలై 21 (అక్షరంన్యూస్):** సమస్యల వలయంలో తల్లాడ బస్టాండ్ కూరుకుపోయింది. పైకి మంచిగానే కనిపిస్తున్న లోపల మొత్తం సమస్యలు తీష్ట వేసింది. బస్టాండు ప్రాంగణం చుట్టూ పిచ్చి మొక్కలతో దర్శనమిస్తుంది. వర్షం వస్తే ప్రాంగణం చుట్టూ నీరు ఉండటమే కాకుండా గుంతలు ఉండటంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా మరుగుదొడ్లు కూడా సరిగా పనిచేయటం లేదు. మరుగుదొడ్లలో నీరు ఉన్నప్పటికీ సెప్టిక్ ట్యాంక్ బావి సరిగా లేకపోవడంతో ప్రయాణికుల బాధలు వర్ణనాతీతం. బస్టాండ్ ప్రాంగణంలో గతంలో స్కూటర్ స్టాండ్ ఉండేది. ప్రస్తుతం అది లేకపోవడంతో ప్రయాణికులు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ పెడుతున్నారు. దీంతో బస్సులు వెళ్లాలంటే వాహనాలతో ఇబ్బందికరంగా మారింది. ఆర్టీసీ అధికారులు ఈ ఏర్పాట్లు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. బస్టాండ్ లో మినరల్ వాటర్ ఏసీ ఫ్రిడ్జ్ ఉన్నప్పటికీ వాటిలో మినరల్ వాటర్ పోయకుండా సాధారణ తాగునీరు వాటర్ పోస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. పైకి ఫ్రిడ్జ్ మంచిగానే కనిపిస్తున్నప్పటికీ లోపల సాధారణ తాగునీరు పోయడంతో అనారోగ్యానికి గురవుతున్నారని ప్రయాణికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఈ బస్టాండ్ కు మరమ్మత్తులు చేయాలని ప్రయాణికులు ముక్త కంఠంతో కోరుతున్నారు.





## చైర్మన్‌కు విజయ్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన దీవెల కృష్ణయ్య..



**ఖమ్మం/తల్లాడ జూలై 21 (అక్షరంన్యూస్):** రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ సంస్థ చైర్మన్ గా ఆదివారం హైదరాబాదులో బాధ్యతలు చేపట్టిన మువ్వా విజయ్ బాబుకు వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల సీనియర్ నాయకులు దీవెల కృష్ణయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ కు ఆయన పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ సంస్థకు మంచి పేరు, ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు జవ్వాజి ఆనంద రావు, తదితరులు ఉన్నారు.

## ప్రజల మనిషి రాయల చంద్రశేఖర్



**ఖమ్మం/ తల్లాడ జూలై 21 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం పినపాక గ్రామానికి చెందిన రాయల చంద్రశేఖర్ సంస్కరణ సభ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలతో నివాళులర్పించి జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్ మియా మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ అన్న చదువుని మధ్యలనే వదిలేసి విప్లవ బాట పట్టారు ఆనాటి నుండి 50 సంవత్సరాల ఉద్యమ కాలంలో దాదాపుగా 20 సంవత్సరాల అజ్ఞాత జీవితం లో పార్టీ బాధ్యతలలో ఇల్లందు . గుండాల. ములుగు. నర్సంపేట. వరంగల్. హైదరాబాద్. పశ్చిమగోదావరి. గుంటూరు. సత్తుపల్లి ప్రాంతాలలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేశారు ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గిరిజనుల దున్నుకునే భూమికి హక్కు కావాలని . పోడు భూములు కొట్టించి గ్రామాలు నిర్మించారు. మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. ఢిల్లీలో జరిగిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు జరిగిన రైతాంగ ఉద్యమంలో కరోనాని కూడా లెక్కచేయకుండా ఢిల్లీలో కార్యక్రమంలో పాల్గొన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోలింగ్ కమిషన్ చైర్మన్గా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులుగా భద్రాద్రి కొత్తగూడెం. మహబూబాద్ జిల్లాల పార్టీ ఇన్చార్జిగా పనిచేశారు ఎన్నో నిర్బంధాలను జైలు జీవితం గడిపారు. ఎన్నో ఎన్కౌంటర్ నుండి తప్పించుకున్నారు ప్రజలే ప్రాణంగా తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పనిచేశారు. ఆయన ఆశ సాధన కోసం అమరుల బాటలో పయనిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో వి రవి, జానీ, రంజాన్, మాధవరావు, మోదిన్షా తదితరులు పాల్గొన్నారు.

## వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**- ప్రముఖ వైద్యులు చీకటి భారవి..**
**- రాష్ట్ర బడ్జెట్ లో వైద్య రంగానికి నిధులు కేటాయింపు పెంచాలి**
**- బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/ వైరా జూలై 21 (అక్షరంన్యూస్):** వైరా: వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ప్రముఖ వైద్యులు చీకటి భారవి అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన వైద్య శిబిరం లో డాక్టర్ భారవి మాట్లాడుతూ ముసురు వర్షాలు వలన దోమలు ఈగలు , ఫంగస్ లాంటి వాటివల్ల డెంగి లక్షణాలు కూడిన జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు.బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ లో వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత మాదినేని రజినీ గుడిమెట్ల మోహన్ రావు పాసంగులపాటి చలపతిరావు, కోట ప్రేమ్ కుమార్ కంభంపాటి సత్యనారాయణ, మల్లెంపాటి ప్రసాద్, శీలం నారాయణరెడ్డి, మందడపు నాగేశ్వరరావు,అనుమోలు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..

**- పెద్ద వాగు ప్రాజెక్టు పరిధిలో ముంపు గ్రామాల సందర్శన..**
**- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**



**ఖమ్మం/తల్లాడ జూలై 21 (అక్షరంన్యూస్) ఖమ్మం:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్ట్ ను పరిశీలించి.. భారీ వర్షాలకు ఈ ప్రాజెక్టు పరిధిలో ముంపునకు గురైన లోతట్టు గ్రామాలను సందర్శిస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతన డ్రెయినేజీ నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామం వద్ద రోడ్డు అభివృద్ధి పనులతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## జక్కంపూడి కృష్ణమూర్తిని పరామర్శ



**ఖమ్మం/ తల్లాడ జూలై 21 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు, మాజీ వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేమిశెట్టి నాగేశ్వరరావు(నాగన్న), కేతేపల్లి భాస్కరరావు పరామర్శించారు. ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడితో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చంపలరాజు ఉన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609